1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం ఫిబ్రవరి 3, 2025



'కొమ్మాల' ప్రారంభం నాటికి రోడ్డు పనులు పూర్తి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-గీసుగొండ

కొమ్మల జాతర ప్రారంభం నాటికి ప్రధాన రహదారి డబుల్ రోడ్డు నిర్మాణం దాదాపు కోటిన్నరతో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొమ్మాల నరసింహస్వామి జాతర మార్చి 6నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా ఎమ్మెల్యే జాతర పరిసరాలను పరిశీలించి,ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాతర సందర్భంగా కావాల్సిన సదుపాయాలను ఆలయ అర్చకులను అడిగి తెలుసుకొని వాటిని పూర్తి చేస్తా అన్నారు. బండ్లు గుట్టచుట్టు తిరగడానికి శాశ్వత మార్గాన్ని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తతితరులు పాల్గొన్నారు.

అబ్ కే బార్ బీసీ సర్కార్

ఈడబ్ల్యుఎస్‌ను రద్దు చేయాలి
42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే..
రేవంత్ ఓసీల చివరి సీఎం
రాబోయేది బిసి సీఎమ్మే..
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/సుబేదారి

అబ్ కే బార్ బీసీ సర్కార్ అంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నినదించారు. ఆదివారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో బిసి రాజకీయ యుద్ధభేరీ బిసి జాక్ జిల్లా అధ్యక్షులు సుందర్‌రాజ్‌యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ కుల గణన లేకుండానే ఓసీలకు 10శాతం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను కల్పించడం దుర్మార్గమన్నారు. వెంటనే 10శాతం ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను తక్షణమే కల్పించాలన్నారు. రేవంత్‌రెడ్డి ఓసీలకు చివరి సీఎం అని, తెలంగాణలో రాబోయేది బిసి ముఖ్యమంత్రేనన్నారు. ఇవ్వాళ కులగణన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం బహిర్గతం చేసిందని, బిసి జనాభా సుమారు 57 శాతం వుందన్నారు. ఈ లెక్కల తేల్చడానికి పాలకులకు 90 ఏండ్లు పట్టిందన్నారు. వాళ్ల లెక్క తేల్చడానికి నాలుగేండ్లు చాలన్నారు. ఈ నేపథ్యంలో బిసి సీట్లలో వున్న ఓసీలు వెంటనే ఆ సీట్లను ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. నిన్నటి దాకా ఒక లెక్క, రేపటి నుండి ఇంకో లెక్క అన్నారు. బిసిలు ఏడాది 1 లక్షా 20 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వానికి జమ చేస్తుంటే మీరు కుప్ప మీద కూర్చొని మాకు రేషన్ కార్డులిస్తామంటారా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రెడ్డోళ్ల, వెలమల లెక్కలు చెప్పండి.. చెప్పరు.. ఓసీలు 20 శాతమని ప్రకటిస్తున్నారన్నారు. అసలు వెలమల జనాభా ఎంత ? 13 మంది ఎమ్మెల్యేలు ఎట్లయితరు ? అని ప్రశ్నించారు. రెడ్ల జనాభా ఎంత ? 60 మంది ఎమ్మెల్యేలు ఎట్లయితరు ? అని ప్రశ్నించారు. పట్టభద్రులు, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన ఓట్లు మనమే వేసుకోవాలని పిలుపునిచ్చారు. బిసిలకు, బి ఫారమ్‌లకు జరుగుతున్న యుద్ధమిదేనన్నారు. ఇందులో బిసిలే గెలవాలన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో ఓసీ వైస్‌ఛాన్స్‌లర్ కొత్తగా ఓఎస్డీ పోస్టును తన సామాజిక వర్గానికి చెందిన అధికారి కోసం సృష్టించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతచారి శవం పక్కన దాక్కున్న మీరు మాపై పెత్తనం చేయడమేంటి ? అని ప్రశ్నించారు. ఊళ్లలో గడీలు కనిపిస్తయ్.. అవి వాళ్ల ఇండ్లు కాదు, నిజాం నవాబు నాడు కట్టించిన తహశీల్దార్ కార్యాలయాలన్నారు. ఇక్కడున్నోళ్లకు చదువు రాకపోతే మహారాష్ట్ర నుండి తీసుకువచ్చిన వాళ్లే వీళ్లన్నారు. 70 ఏండ్లు మీ సోపతి చేస్తే రూ.7 లక్షల కోట్ల అప్పుయ్యిందన్నారు. లక్షల కోట్లు లూటీ జరిగిందన్నారు. మా దగ్గర డబ్బులు లేవంటున్నరని, తెల్లారేసరికి బిఆర్ఎస్ పార్టీని కొనేస్తమన్నారు.

తెలంగాణ జాతిపిత జయశంకర్

తెలంగాణ జాతిపితగా జయశంకర్ సార్‌ను గౌరవిస్తామని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. మీరు గౌరవించేదేంది.. జయశంకర్ సార్‌ను మేమే గౌరవించుకుంటామన్నారు.

బిసిలు, ఎస్సీలు ఏకం కావాలి : మోత్కుపల్లి నర్సింహులు

బిసిలు, ఎస్సీలు ఏకమై కొట్లాడి రాజ్యాధికారం తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. రాజ్యాధికారం రాకుంటే మనమేం సాధించలేమన్నారు. అంబేద్కర్ ఇచ్చిన అవకాశం ఓటు హక్కు అని, మన ఓట్లను మనమే వేసుకోవాలన్నారు. ఒక్కో ఇంట్లో ఇద్దరు ఎమ్మెల్యేలయితాండ్రని, నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో మూడు రిజర్వ్‌డ్ అయితే ఒక్క నియోజకవర్గంలో బిసి ఎమ్మెల్యే ఉన్నడని, మిగిలిన 8 నియోజకవర్గాల్లో రెడ్లే ఎమ్మెల్యేలుగా వున్నారన్నారు. మీ అబ్బ జాగీరా ? మీ జనాభా ఎంత ? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మాదిగల జనాభా పెద్ద మొత్తంలో ఉన్న ఒక్క ఎంపి పదవి లేదన్నారు. మార్పు రావాలని కోరారు. ఉదయించే సూరీడు మల్లన్న అని అభినందించారు. సామాజిక న్యాయం చేయనోడు పాలనకు అర్హుడు కాదన్నారు. మీకు మేం సహకరిస్తం, ఎస్సీ వర్గీకరణకు మీరు మాకు సహకరించాలన్నారు.

ఇది ఆరంభమే.. : సుందర్ రాజ్ యాదవ్

బిసి రాజకీయ యుద్ధ భేరీ సభ ఇది ఆరంభం మాత్రమేనని, హైద్రాబాద్‌లో 10 లక్షల మందితో సభ నిర్వహించేంత వరకు ఈ పోరాటం కొనసాగుతూనే వుంటుందని బిసి జాక్ జిల్లా అధ్యక్షులు సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. స్థానిక సంస్థలు, ఎమ్మెల్సీ ఎన్నికలున్నాయని, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నానని, బిసిలందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓట్లు మనవే.. సీట్లు కూడా మనవే కావాలన్నారు. ఈ సభలో తమిళనాడుకు చెందిన రాజ్యసభ సభ్యులు విల్సన్, బిసి మండల్ మనుమడు ప్రొఫెసర్ సూరజ్ మండల్, బిసి మేధావుల ఫోరం కన్వీనర్, పూర్వ ఐఎఎస్ అధికారి టి. చిరంజీవులు, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జమాతే ఇస్లామి తెలంగాణ అధ్యక్షులు ఎంకెఎం జాఫర్, బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమస్యలపై ప్రశ్నిస్తేనే సొసైటీలో మార్పు

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద
విద్యార్థుల ఫిర్యాదులపై సత్వరమే పరిష్కారం
గురుకులాలు, హస్టళ్ల తనిఖీ, మెమోలు జారీకి ఆదేశం



నవతెలంగాణ-నెక్కొండ

విద్యార్థులకు తన విద్యాభ్యాసనంతో పాటు గురుకులాలు, హస్టళ్లలో నెలకొన్న సమస్యలపై ప్రశ్నించినప్పుడే సొసైటీల్లో, సమస్యల్లో మార్పు చూడగల్గుతామని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. గురుకులాలు, హస్టళ్లల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఇంట్లో ఉన్నామనే అనుభూతిని నిర్వాహకులు కల్పించేలా, విద్యార్థులు ఆస్వాదించేలా దినచర్య సాగించాలన్నారు. నెక్కొండ మండలంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల, ఎస్టీ పోస్టుమెట్రిక్ బాలుర, బాలికల వసతి గృహాలు, కస్తూర్బాగాంధీ గురుకులాలను ఆదివారం జిల్లా కలెక్టర్ సత్యశారవ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు, వంటలు,వంట గదుల నిర్వాహణ, స్టాకు నిల్వలు, విద్యార్థుల సమస్యలపై ఆరా తీశారు. గురుకులాలు, హస్టళ్లలోని విద్యార్థులు, విద్యార్థినిల సమస్యలను పరిష్కరించేందుకు ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేసామని, సమస్యలుంటే ఫిర్యాదుతో తెలుపాలని, పిల్లల సమస్యలపై సత్వరమే పరిష్కారమయ్యేలా కృషి చేస్తామన్నారు. ప్రిన్సిపళ్లు, వార్డెన్లు ఇంట్లో పిల్లల మాదిరిగా స్వీకరించి విద్యార్థుల అభ్యున్నతి తోడ్పాటునందించాలన్నారు. విద్యార్థులు సైతం ఉన్నత లక్ష్యంపైనే దృష్టి సారించాలన్నారు. టీజీఆర్ఎస్‌లోని హస్టల్‌లో జనవరి నెలలో రిజిష్టర్ ఖాళీలో ఉండడంతో స్టాక్ నమోదును పరిశీలించిన కలెక్టర్ నమోదు చేయకపోవడంపై నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ప్రదీపను ప్రశ్నించి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వీడి విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. రికార్డులన్ని ప్రిన్సిపల్ ఆధీనంలో ఉండగా రికార్డులు చూపకపోవడం పట్ల ప్రిన్సిపల్ మమతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గురుకులంలో కూరగాయల సాగుకు అనువుగా ఉన్న భూమిలో వెంటనే సాగులోకి తీసుకువచ్చి రకరకాల కూరగాయాలను నాటించాలన్నారు. విద్యార్థినిలను సెలవురోజుల్లో యూనిఫాం ధరించాలనే నిబంధన కాకుండా ఇంట్లో ఉన్నామనే అనుభూతి కలిగేలా సివిల్ డ్రెస్సులను ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఎస్టీ పోస్టుమెట్రిక్ బాలుర హస్టల్‌ను తనిఖీచేసిన కలెక్టర్ వంటగదిలోకి వెళ్లి వంటలను, నిల్వ స్టాకును పరిశీలించి విద్యార్థులతో కలిసి నేలపై కూర్చోని భోజనం చేసిన రుచికరంగా ఉన్నట్లు చెప్పారు. విద్యార్థులందరూ ఏకరీతిన యూనిఫాంగా క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. విద్యార్థులను క్రీడల్లో సైతం ప్రోత్సహించాలని, ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించాల్సిందేనని వార్డెన్ రవీందర్‌కు చెప్పారు. ఎస్టీ పోస్టుమెట్రిక్ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ వంటగదిని, స్టాకును పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని వార్డెను విజయలక్ష్మికి సూచించారు. పెద్దకొర్పోలులోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ రిజిష్టర్లు, స్టాకు నిల్వలు, ఫిర్యాదులు, స్టోర్ రూంలోని క్రీడా సామాగ్రి, మంచినీటి వినియోగించే నీటి తొట్టిలను తనిఖీ చేశారు. విద్యార్థులకు రోజువారీగా అందించే మెనూ వివరాలు పూర్తిస్థాయిలో నమోదు చేయకపోవడంపట్ల ఇన్‌చార్జ్ ఉపాధ్యాయురాలు లక్ష్మీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, ఇంకేమైనా సమస్యలుంటే ఫిర్యాదు పెట్టేలా వేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలపై దృష్టిసారించాలని, విద్యార్థులకు అభ్యాసన పుస్తకాలు చేరకపోవడంపై అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినిలకు క్రీడలకు దూరం చెయ్యవద్దని, క్రీడా సామాగ్రి అందించి కేటాయించిన సమయాల్లో క్రీడలు పిఈటీ ఆడించాలని సూచించారు. స్టాక్ నిల్వల గదిలో బియ్యం నిల్వలు, ఇతరత్రాపై వెనువెంటనే సర్ధించాలని, మెనూ ప్రకారం తప్పక విద్యార్థులకు నూనెతో కూడిన పదార్థాలు కాకుండా రుచికరమైన, బలవర్ధకమైన భోజనాన్ని మాత్రమే అందించాలన్నారు. టీజీఆర్ఎస్ గురుకుల ప్రిన్సిపల్ మమత, కెజిబివి ఎస్‌వో రజిత, ఇన్‌చార్జ్‌లు లక్ష్మీ ప్రదీప, అకౌంటెంట్ శ్యామల, పిఈటీ సమ్మక్కలకు మెమో జారీ చేసి శాఖపరమైన విచారణకు డిఈఓకు ఆదేశించినట్లు చెప్పారు. కలెక్టర్ పర్యటనలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ నరేందర్, ఎస్సై మహేందర్ ఉన్నారు.

ఇంటర్ ప్రయోగ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

3నుండి జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు ప్రారంభం
3484 జనరల్, 1496 ఒకేషనల్ విద్యార్థులు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రయోగ పరీక్షలు నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్‌సుమన్ తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమయ్యే ప్రయోగ పరీక్షల వివరాలు తెలిపారు. ఈ పరీక్షలు మూడు విడుతల్లో నిర్వహించ బడుతాయని, ఈ నెల 3 నుండి 7 వ తేదీ వరకు మొదటి విడుతలో 13, 8 నుండి 12వ తేదీ వరకు రెండో విడుత, 13 నుండి 17వ తేదీ వరకు, మూడో విడుతల్లో పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ రోజు ఉదయం 9నుండి 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2నుండి 5 గంటల వరకు రెండు వేళల్లో పరీక్షలు జరుగనున్నాయి. పరీక్ష ప్రశ్నాపత్రాలను సంబంధిత ఛీఫ్ సూపరింటెండెంట్లు ముందస్తుగా డౌన్‌లోడ్ చేసుకుంటారని,ప్రశ్నాపత్రాల పాస్‌వర్డ్ పరీక్షకు సంబంధిత ఎగ్జామినర్ సెల్ ఫోన్ లోకి నేరుగా గంట ముందు పంపించ బడుతుందన్నారు. ఆయా పాస్ వర్డ్‌లతో మాత్రమే ప్రశ్నాపత్రాలు తెరుచు కుంటాయని, ఆయా ప్రశ్నలతోనే పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. ఎట్టి పరిస్థితిలో ప్రశ్నల మార్పు ఉండదని, పరీక్షలకు సంబంధించిన ల్యాబ్ మెటీరియల్, సీసీ కెమెరాలు, నీటి వసతి, ఎలక్ట్రిసిటీ, ఇంటర్నెట్ తదితర అన్ని సదుపాయాలున్న కళాశాలలనే పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశారని తెలిపారు. విద్యార్థులు హాల్ టికెట్లను కళాశాలల లాగిన్లలో బోర్డు వెబ్ సైట్ ద్వారా నేరుగా డౌన్ లోడ్ చేసుకోవచ్చుని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఇంటర్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేసిందని, విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరుకు ఫోన్ చేసి అన్ని వివరాలు పొందవచ్చుని తెలిపారు.

హనుమకొండకు తరలివెళ్లిన బీసీలు

నవతెలంగాణ-శాయంపేట

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తలపెట్టిన బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభకు ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీసీ అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగ మండల కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక నాయకుడు దామెరకొండ కొమురయ్య, బీసీ రాజ్యాధికార సమితి మండల అధ్యక్షుడు ఉప్పు నర్సయ్యలు జెండ ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బాసని నవీన్, బాసని సాంబమూర్తి, రాజేష్, ప్రకాష్, రాకేష్, చిరంజీవి, ప్రభాకర్, వీరన్న, చంద్రమౌళి, కొమురయ్య, రమేష్, కుమార్, ధనంజయ, కిషన్, సదయ్య ప్రభాకర్, రాములు, సత్యం, పవన్. సదానందం పాల్గొన్నారు.



అక్రమంగా మట్టి దందా...

- పగలు, రాత్రి అనే తేడాలేకుండా మట్టి తరలింపు
- చోద్యం చూస్తున్న అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని టూక్యతండా శివారులో గతవారం రోజులుగా అక్రమంగా మట్టి తవ్వకాలు రాత్రి పగలు తేడా లేకుండా నిర్వహిస్తున్నారు. ఓ అక్రమ మట్టి వ్యాపారి నిత్యం లారీలతో మట్టిని అక్రమంగా తరలిస్తూ మూడు పువ్వులు, ఆరు కాయలుగా తన దందాను కొనసాగిస్తున్నారని బహిరంగంగా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నెక్కొండ, పర్వతగిరితో పాటు చుట్టుపక్కల గ్రామాలకు భారీ టిప్పర్లలో మట్టిని అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నాడు. టిప్పర్లు వెళ్లడంతో రోడ్లన్నీ శిథిలమవుతున్నాయని ఆయా ప్రాంతాల రైతులు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా అధికారుల కళ్లెదుటే జరుగుతున్నా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత మైనింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు.. మట్టిని తరలించే వాహనాలను, హిటాచి మిషన్ వెంటనే సీజ్ చేసి, దందా నిర్వహించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.



గర్భిణులకు మౌత్ వాష్ కీలకం

సూపరింటిండెంట్ డాక్టర్ రామ్మూర్తి

నవతెలంగాణ-వర్ధన్నపేట

గర్భిణులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తప్పనిసరి మౌత్‌వాష్‌లు వినియోగించుకుని పరిశుభ్రత పాటించాలని వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రామ్మూర్తి సూచించారు. డెంటల్ సర్జన్ డాక్టర్ భరత్‌రెడ్డి మౌత్‌వాష్‌లు ఫార్మాసి బహూకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్మూర్తి, భరత్‌రెడ్డి మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డకు తలెత్తకుండా ఉండాలంటే గర్భిణులు మౌత్ వాష్‌లు ఎంతో కీలకమన్నారు. నోటి, దంత వైద్యంలో గర్భిణులు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంఓ విజయ్‌కుమార్, పలువురు డాక్టర్‌లు భరత్‌రెడ్డిలను అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్‌లు సిస్టర్‌లు ఫార్మసిస్ట్ విమల శశికళ, నర్సింగ్ సూపర్ ఇండెంట్ ఫ్లోరెన్స్ పద్మ పలువురు పాల్గొన్నారు.



కాట్రపల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ముర్రి రాజేందర్ మణికంఠ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయగా ఆదివారం పార్టీ జిల్లా నాయకుడు జిల్లా సుధీర్‌రెడ్డి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిల్లా మాట్లాడుతూ గ్రామస్తులకు శుద్ధిత తాగునీరు అందించేందుకు పార్టీ ముఖ్య కార్యకర్త రాజేందర్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్, పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడివెల్లి శ్రీనివాస్, కత్తి సోమన్న, కత్తి యాకయ్య, చెన్నబోయిన యాకయ్య, గిరిక సురేష్, రాంపెల్లి రాజాలు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-రాయపర్తి

ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం మండలంలోని మైలారం గ్రామం శివారులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడల వల్ల స్నేహ సంబంధాలు పెరుగుతాయని తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి జిల్లా స్థాయి టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, లేతకుల మధుకర్‌రెడ్డి, ఉప్పుగల్ల శ్రీనివాస్, పరుపాటి రాజిరెడ్డి, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణులకు ఉచిత వైద్య శిబిరం

- ఐఎంఏ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజిత్

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందించేందుకే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా కార్యదర్శి డాక్టర్ అజిత్ మహమ్మద్ అన్నారు. ఆదివారం ఖిలా వరంగల్ మండలం నక్కలపల్లిలో ఐఎంఏ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ అజిద్ మొహమ్మద్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో నక్కలపల్లి గ్రామ ప్రజలతోపాటు ఇటుక బట్టీలలో పని చేస్తున్న కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు ఉచితంగా బిపి, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమున్నా వారికి ఈసిజి తీశారు, మామునూరు సిఐ రమేష్ శిబిరనికి హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ నాగార్జునరెడ్డి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ రేవంత్, డాక్టర్ జటాధర్, డాక్టర్ శిరీష్, మంతెన శిరీష, మానస, శ్యామల ప్రోగ్రాం ఆర్గనైజర్స్ వెల్ది రాజేందర్, ఉసిల్ల కుమార్, ఉసిల్ల మల్లయ్య మన్నే బాబురావు, సాదు రాజశేఖర్, బన్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని పీఏసిఎస్ డైరెక్టర్ చీదురు క్రిష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందగా పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్‌కుమార్, మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు ఆదివారం మృతుని నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు సొసైటీ డైరెక్టర్‌లు జూల్లపెల్లి గంగాధర్‌రావు, దొమ్మటి లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ మాడ్గుల రాజు, నాయకులు చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.



అక్బర్ కుటుంబానికి కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు అక్బర్ తల్లి మహ్మద్ మహబూబీ (75) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులు మహ్మద్ చోటు మృతురాలి స్వగృహానికి చేరుకొని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండారి సతీష్, నాయకులు నాంపల్లి రవీందర్, గజ్జెల సదయ్య, యువజన కాంగ్రెస్ మండల ఉపా ధ్యక్షులు కుల్ల యాకాంతం, మహిళా నాయకురాలు తీగల సునీత, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర సురేందర్, సంజీవ, రషీద్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలనతో అటకెక్కిన అభివృద్ధి

-తండాలు, గ్రామాల రోడ్ల నిర్మాణాలను అడ్డుకున్న కాంగ్రెస్ నాయకులు
- నిలిచిన రోడ్ల పనులతో ప్రజల ఇబ్బంది
-బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే గ్రామాలలో అభివృద్ధి పనులు అటకెక్కాయని, గ్రామాలలో, తండాల్లో అభివృద్ధి లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పార్టీ హయాంలో మూలతండాలలో, గ్రామాలలో రోడ్లు నిర్మాణ పనుల కు నిధులు విడుదల చేసి శంకుస్థాపన చేసిన రోడ్లను ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి పనులు నిలిచి పోయాయని అన్నారు. తండాలలో గ్రామాలలో చేపట్టాల్సిన రోడ్ల నిర్మాణ పనులను గాలికి వదిలేసి గ్రామ ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. నిలిచిన రోడ్ల నిర్మాణ పనులతో ప్రజల ప్రయాణాలలో అనేక ప్రమాదాలు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలలో గెలుపు కోసమే కాంగ్రెస్ పార్టీ అనేక కుట్రలకు పూనుకుందని, ప్రజలు దాన్ని పసిగడుతున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజలు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు. మాజీ మార్కెట్ చైర్మన్ మత్తిని శ్రీనివాస్, ఒడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్‌లతో పాటు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల దరఖాస్తు పొడిగింపు

డిసిఓ, ప్రిన్సిపల్ పి అపర్ణ

నవతెలంగాణ-పర్వతగిరి

సాంఘిక, సంక్షేమ, గురుకుల పాఠశాలలో 5,6,7,8,9 తరగతుల్లో చేరేందుకు దరఖాస్తు గడువు ఈ నెల 6వరకు పొడిగించడం జరిగిందని వరంగల్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల డిసిఓ పి.అపర్ణ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.4,5,6,7,8 తరగతులు చదివే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఉచిత ఆంగ్ల విద్య, ఉచిత పుస్తకాలు, నాణ్యమైన పోష్టికాహారంతో పాటు క్రీడలు నిర్వహిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని ఆమె కోరారు.



యాదవ సంఘం అధ్యక్షుడి ఎన్నిక

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని మాదన్నపేట గ్రామ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా వంగ రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కొడాలి నరేష్, ప్రధాన కార్యదర్శిగా కుమారస్వామి, కోశాధికారిగా శ్రీనివాస్లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వంగ రాజ్‌కుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

అబాకస్‌లో వికాస్ స్కూల్ ప్రభంజనం

నవతెలంగాణ-దామెర

విశ్వం ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో మండలంలోని లాదెళ్ల గ్రామ వికాస్ హై స్కూల్ విద్యార్థులు అబాకస్ సీనియర్ లెవెల్ 1లో 5వ తరగతి సిహెచ్ సంజయ్ రాష్ట్రస్థాయి మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. అబాకస్ స్టార్ జూనియర్ లెవెల్ 1లో 2వ తరగతి విద్యార్థి బి అభియాన్ రాష్ట్రస్థాయి రెండో బహుమతి గెలుపొందారు. వేదిక్ మ్యాథ్స్‌లో 9వ తరగతి దండు సహస్ర రాష్ట్రస్థాయి మూడో బహుమతి సాధించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని జాతీయస్థాయి పోటీలకు ఎన్నిక చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పాఠశాల యజమాన్యం శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్బర్, అకాడమిక్ ఇంచార్జ్ మహమ్మద్ యాకూబ్ పాషా, జి శ్రీజ వేదిక్ మ్యాథ్స్ ట్రైనర్ ప్రావీణ్య పాల్గొన్నారు.



హైస్కూల్లో సరస్వతిదేవి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలోని హైస్కూల్లో వసంత పంచమిని పురస్కరించుకొని ఆదివానం ఘనంగా సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్‌కుమార్ హాజరైనారు. పాఠశాలలో 1974 -75 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు గోల్డెన్ జూబ్లీ వేడుకలలో భాగంగా వారు జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్టాపన చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నవీన్, దేవేందర్, కమలాకర్, వెంకటరెడ్డి, మాధవి, రుక్మిణి, పాఠశాల చైర్మన్ మల్లికాజ్యోతి పూర్వ విద్యార్థులు ధనుంజయ్, కృష్ణమూర్తి, సాంబయ్య గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం 20 మంది విద్యార్థులకు గురువుల సమక్షంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.

బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సహా కార్యదర్శిగా సదానందం

నవతెలంగాణ-శాయంపేట



బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సహా కార్యదర్శిగ మండల కేంద్రానికి చెందిన బత్తిని సదానందం గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగ తన నియమకానికి సహకరించిన సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజుగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



నూతన రిజిస్ట్రార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యార్థులు

నవతెలంగాణ-నక్కలగుట్ట

కాకతీయ విశ్వవిద్యాలయం నూతన రిజిస్ట్రార్‌గా నియమితులైన ఆచార్య వి.రామచంద్రంను ఆదివారం బిఎల్ఐసి విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి,శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రో. అంజయ్య తో పాటు విద్యార్థులు ప్రవీణ్ , రాజేష్, రంజిత్, నరసింహ, డానియల్, తిరుపతి, స్నేహ, నీరజ, అఖిల, నందిని, స్పందన, అనిత తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన కడారి శ్రీపాల్‌కు చెందిన గేదె ఆదివారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.90వేలు ఉంటుందని యజమాని తెలిపారు. గేదె రోజూ లాగానే మేతకు వెళ్లి మేస్తూ పంట కాలువ వద్ద నీరు తాగడానికి వెళ్లి నీరు తాగుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. నష్టపోయిన యజమానికి ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్, బీఆర్ఎస్ నాయకుడు జెట్టి రాజేందర్ ప్రభుత్వాన్ని కోరారు.





హాస్టల్‌లలో నూతన మెనూ అమలు చేయాలి

యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్

నవతెలంగాణ-కమలాపూర్

ప్రభుత్వ హాస్టల్లో నూతన మెనూ అమలు చేయాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన మెనూ విద్యార్థుల సంక్షేమంపై కమలాపూర్ బీసీ బాయ్స్ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నూతన మెనూ అమలు చేస్తూ విద్యార్థులందరికీ నాణ్యమైన భోజనం అందిస్తామని ప్రకటన చేసి ఇన్ని రోజులు గడుస్తున్నా అమలు చేయడం లేదని మండిపడ్డారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారితో కలిసి భోజనం చేశారు.విద్యార్థులకు చలికాలంలో పూర్తిస్థాయిలో దుప్పట్లు, దోమతెరలు అందించాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా నూతన మెనూ అమలు చేయాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ రాకేష్ మహేష్ అరుణ్ పాల్గొన్నారు.

ఆర్ కృష్ణయను కలిసిన రాజేష్ ఖన్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యను తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్‌ఖన్నా మర్యాద పూర్వకంగా కలిసి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరీ అందజేశారు. ఈ సందర్భంగా టుంగుటూరి రాజేష్‌ఖన్నా మాట్లాడుతూ సాంప్రదాయ మత్స్యకార గంగపుత్రులు కేవలం చేపల వేటే కుల వృత్తిగా జీవనం సాగిస్తూ రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో వెనుకబడి ఉన్న గంగపుత్ర కులస్తులను ఎంబీసీ, అత్యంత వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చుటకు జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

ఇండ్ల స్థలాలు, పట్టాల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడి

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం చుక్కయ్య

నవతెలంగాణ-నక్కలగుట్ట

ఇండ్ల స్థలాలు, పట్టాల సాధన కోసం ఈ నెల 4న కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్టు సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం చుక్కయ్య తెలిపారు. ఆదివారం హనుమకొండ జిల్లా న్యూశాయంపేటలో ఓరుగంటి సాంబయ్య అధ్యక్షత వహించిన జనరల్ బాడీ సమావేశంలో నిర్వహించగా చుక్కయ్య హాజరై మాట్లాడారు. ప్రభుత్వ భూములను సర్వే చేసి అర్హులైన పేదలందరికీ పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని, సర్వే నంబర్ 966లో గల 4:30 గుంటల ప్రభుత్వభూమిలో పేదలచే ఎర్రజెండాలు పాతి భూమిని ఆక్రమించడం ద్వారా భూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. కాజీపేట మండలంలోని అన్ని వార్డులు, గ్రామాలలో సర్వేలు చేసి నిజమైన లబ్దిదారులను గుర్తించి వాళ్లందరికీ ప్రభుత్వ పథకాలను అందించాలని, సర్వే నంబర్ 579కందుల బండ భూమిని భూ కబ్జాదారుల నుండి కాపాడి పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సూర్జిత్ నగర్‌లో 58జీవో ప్రకారం 300 కుటుంబాలకు ఇండ్ల పట్టాలు, న్యూ శాయంపేట అంబేద్కర్ నగర్లో పూర్తి అయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను



పేదలకు పంచాలని, లేనిచో రాబోవుకాలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కారు ఉపేందర్, కాజీపేట మండల నాయకులు మదన్‌చారి, దార్ల ప్రభాకర్, గజవెల్లి మొగిలి, జంపాల మురళి, డి లక్ష్మి, కురుకు రజిత, భవాని వెంకటేష్, ఇనుముల వనమాల, ఎండి షరీఫుద్దీన్, ప్రశాంత్, రామక్కా, అబ్రహం, రేణుక, జ్యోతి, రాజేశ్వరి, రాజు, రజిత, సునీత, ఉమా తదితర గుడిసవాసులు పాల్గొన్నారు.

వాతావరణ మార్పుకు మొక్కే దిక్కు

నవతెలంగాణ-హసన్‌పర్తి

వాతావరణ మార్పుకు మొక్కే దిక్కు అని హన్మకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై.వి గణేష్ అన్నారు. ఆదివారం ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవాన్ని పురస్కరించుకొని హసన్ పర్తి మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో సుమారు 350 నీడ,పండ్ల,పూల నిచ్చే మొక్కలను వరంగల్ యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్ (యుఎఫ్ఇపి) నేతృత్వంలో నాటించారు. ఈ సందర్భంగా శ్రవణ్‌కుమార్ అధ్యక్షతన విద్యార్థినులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.చెట్లు నాటే కార్యక్రమానికి ముఖ్య భూమిక పోషించిన కీ.శే.రాజయ్య జ్ఞాపకార్థం 'నల్లెల్ల రాజన్న స్మృతి వనం'గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేష్ మాట్లాడుతూ నేడు నాటిన మొక్కలకు నీటిని ఇవ్వడం ద్వారా సంరక్షణ చర్యలు చేపట్టి ఈ కేజీబీవీ అందరికీ ఆదర్శం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాజీపేట విశ్రాంత జిల్లా అటవీ అధికారి పురుషోత్తం, వరంగల్



మున్సిపల్ నగర పాలక ఉద్యానవన అధికారి రమేష్, యుఎఫ్ఇపి కోశాధికారి సుధాకరస్వామి, కార్యవర్గ సభ్యులు, ఇందారపు నాగేశ్వర్‌రావు, సుజాత స్కూల్ ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాంకర్ణ, కేజీబీవీ పిఇటి అనూష పాల్గొన్నారు.

ఉపాధి కూలీల ప్రమాద బీమాను పెంచాలి

డీబీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉపాధి హామీ కూలీలకు పనివద్ద ప్రమాద బీమాను 2లక్షల నుండి 10లక్షలకు పెంచాలని, ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పనిదినాలను 200 రోజులకు పెంచాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఫిబ్రవరి 02 న జాతీయ 19వ గ్రామీణ ఉపాధి హామీ కూలీల దినోత్సవ ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో 20రోజులు పని చేసిన కుటుంబాలకు మత్రమే భరోసా ఇస్తామనే నిబంధనలను తీసివేయాలని, దీని వల్ల తక్కువ కుటుంబాలు మత్రమే అర్హత సాదించే అవకాశముందన్నారు.కనుక కూలీలకు ఉపాధి హామీ షరతును ఎత్తివేయాలని,ఉపాధి హామీ కూలీకి 600వేతనాన్ని ఇవ్వాలని, పని కల్పించలేని పరిస్థితిలో కూలీలకు నిరుద్యోగ భృతి చెల్లించాలని, ఉపాధి హామీ



కార్డులను తొలగించకుండా ఉపాధి కూలీలకు హక్కుగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నాయకురాలు బొౌతు రాధ,బొౌతు భాగ్య,అడేపు రమాదేవి, ఉపాధి హామీ కూలీలు లక్ష్మి, వసంత, నిర్మల, మల్లేషం, కనుకయ్య, సంధ్య, ప్రమీల, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాదిగల మహాయుద్ధభేరి సభకు తరలిరావాలి

నవతెలంగాణ-కమలాపూర్

వెయ్యి గొంతులు లక్షల డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వెయ్యి గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన వాల్ పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిళ్ల రాజు మాదిగ, ఎమ్మెస్పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇసంపెల్లి రమేష్ మాదిగ, ఎమ్మెస్పి జిల్లా నాయకులు నద్దునూరి ప్రసాద్ మాదిగ పాల్గొన్నారు.

శాయంపేట : ఈ నెల 7న హైదరాబాద్‌లో తలపెట్టిన మాదిగల మహా యుద్ధభేరి సభకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల స్టీరింగ్ కమిటీ చైర్మన్ ముక్కెర ముఖేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శనివారం లక్షల డప్పులు వేల గొంతుల పోస్టర్‌ను ముఖేష్ ఆధ్వర్యంలో పలువురు పాల్గొని ఆవిష్కరించారు.కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి వాసక్టర్ ఎమ్మార్పీస్ మండల అధ్యక్షులు తుడుం వెంకటేష్ అంకెల్ల దేవయ్య మారేపల్లి నందం, అరికెల్ల ప్రసాద్, ప్రవీణ్, మోహన్, రంగుబాల షాపయ్య శంకర్, భాష్ పాల్గొన్నారు.



ఎల్కతుర్తి : ఎస్సీ వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే లక్ష డప్పులు..వేల గొంతుల సాంస్కృతిక మహాప్రదర్శన కరపత్రం గోడ పత్రికను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈర రమేష్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ, కార్యదర్శి ఎల్తూరి సురేష్ మాదిగ, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జూపాక సదానందమాదిగ, గోపాల్‌పూర్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని అంబేద్కర్ సెంటర్లో ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య ఆధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య పాల్గొని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో బీసీ నాయకులు చీమల బిక్షపతి, బిజెపి యువ నాయకులు బొట్ల మధు, బొట్ల భాస్కర్, నరుకుడు రవి, మాసాని రమేష్, గాదరి ఉప్ప స్వామి, బొట్ల కుమారస్వామి, బొట్ల రాములు,అర్షం యాకయ్య, పసుల కుమార్, కాసర్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కడారి గూడెం అధ్యక్షులు సిలువేరు రాజు అన్నారు. ఆదివారం వర్ధన్నపేట మండలం కడారిగూడెం గ్రామంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో రంజిత్ సంపత్ మహేష్ శ్రీనివాస్ ఎల్లయ్య పాల్గొన్నారు.

మోడీ బడ్జెట్ కార్పోరేట్లకు అనుకూలం

నవతెలంగాణ-పర్వతగిరి



పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా, కష్టజీవులకు వ్యతిరేఖంగా ఉందని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. అంబానీ, ఆదాని తయారుచేసిన బడ్జెట్‌ను ఆర్ఎస్ఎస్ కను సన్నల్లో ఆర్థిక మంత్రి చదివినట్టు ఉందని తీవస్థాయిలో వ్యాఖ్యనించారు. తెలుగు రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాలపై సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి ప్రశ్నించకుంటే చరిత్ర క్షమించదని హెచ్చరించారు. ఇది కార్పొరేట్ల అనుకూల బడ్జెట్ తప్ప పేదలకు అనుకూలమైన బడ్జెట్ కాదని విమర్శించారు.

వర్ధన్నపేట : పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ విమర్శించారు.ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు.

మహిళ అదృశ్యం

నవతెలంగాణ-గీసుగొండ

ఆసుపత్రికి వెళ్లి వస్తా అని ఇంట్లో చెప్పి అదృశ్యం అయిన మహిళ ఈ సంఘటన వరంగల్ జిల్లా గీసుగొండ మండంలోని మనుగొండలో చోటు చేసుకుంది. సీఐ మహేందర్ కథనం..గత కొన్ని నెలల క్రితం నాగరాజు అక్షరతో వివాహం జరిగింది. తరుచూ గొడవలు జరుగుతుండగా పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడి నచ్చజెప్పి అక్షరను భర్త నాగరాజు ఊరు మనుగొండకి పంపారు. గత నెల 27న ఆసుపత్రికి వెళుతున్నాను అని చెప్పి వెళ్లి ఇప్పటి వరకు రాలేదని అక్షర తండ్రి భాస్కర్ ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినరంజిత్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాదు జూబ్లీహిల్స్‌లో తన స్వగహంలో మర్యాదపూరకంగా బొకేతో శుభాకాంక్షలు తెలియజేసిన హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్ల రంజిత్ రెడ్డి ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి13 నెలలో ఎన్నో అభివృద్ధి సంక్షేమాలు ఏర్పాటు చేసిందన్నారు.ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, మహాలక్ష్మి, గహలక్ష్మి రైతు భరోసా, ఆత్మీయ భరోసా వంటి పథకాలతో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

పెద్దల బ్యాగులు నింపే కేంద్ర బడ్జెట్

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య

నవతెలంగాణ-ఐనవోలు

పేదలకు ఉపాధి చూపే ప్రభుత్వం కాదు. పెద్దల బ్యాగులు నింపే ప్రభుత్వ బడ్జెట్ అని కే.లింగయ్య అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బడ్జెట్ 50,65,345 కోట్లతో ప్రవేశ పెట్టింది.



ఈ బడ్జెట్ కేటాయింపులలో ఉమ్మడి వరంగల్‌కు మొండిచేయి చూపిందని, పేదల ఉపాధి చూపే ప్రభుత్వం కాదని, పెద్దల బ్యాగులు నింపే బడ్జెట్ అని విమర్శించారు. వరంగల్ మహానగర అభివృద్ధికి అమృత్, హృదయ్ లాంటి పథకాలకు సరైన నిధులు కేటాయించకుండా నగర జిల్లా అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ కేంద్ర బడ్జెట్ అనేకంటే ఎన్నికలు జరిగే రాష్ట్రాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసుకున్న బడ్జెట్‌గా ఉందన్నారు. రాష్ట్రంలో ఇద్దరు బిజెపి మంత్రులు, 8మంది పార్లమెంట్ సభ్యులు వున్నప్పటికీ రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టలేకపోయారని, రాష్ట్ర విభజన హామీలు గాలికొదిలేశారని విమర్శించారు.



మృతుల కుటుంబాలకు పింగిళి పరామర్శ

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగళి వెంకట్రాం నరసింహారెడ్డి ఆదివారం పరామర్శించారు.మండలంలోని గంటూరుపల్లె గ్రామంలో మృతి చెందిన రేవూరి సుగుణమ్మ, గంట లింగారెడ్డి కుటుంబ సభ్యులను, హసన్‌పర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గొర్రె కిరణ్ తండ్రి, బీజేపీ నాయకుడు మారపల్లి రామచందర్ తల్లి మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించారు. పింగళి వెంట కాంగ్రెస్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, ఎల్ఐసి వెంకన్న, ఉదయ్‌రెడ్డి, మదన్‌గౌడ్, జోరుక పూల, సౌరం సుధాకర్, జన్ను రవి, పుల్ల రవి, బల్సుకూరి శ్రీనివాస్, కొయ్యడ సునీల్, బత్తుల స్వాతి, రామ్‌రెడ్డి, జగన్‌రెడ్డి, సంతోష్, చాణిక్యరెడ్డి, కొయ్యడ దేవరాజు, సౌరం సాంబయ్య, భగత్, సురేందర్, చరణ్ తేజ పరామర్శించిన వారిలో ఉన్నారు.



ఘనంగా సెయింట్ గాబ్రియల్ 70వ వార్షికోత్సవం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాజిపేట ఫాతిమా నగర్‌లోని సెయింట్ గాబ్రియల్ హై స్కూల్‌లో శనివారం సాయంత్రం స్కూల్ 70 వార్షిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అధ్యక్షులుగా రెవ, బ్రదర్ ,జాన్ కల్లారకళ్, ముఖ్య అతిథులుగా డీఎఫ్ఓ మంచిర్యాల శివ్‌ఆశిష్‌సింగ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ స్) హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా, ఆహ్వానితులుగా డాక్టర్ మరిరెడ్డి రమ్య, నేహ అగర్వాల్, సంతోష్ మండువా, పాఠశాల పూర్వపు ప్రిన్సిపల్స్ కరస్పాండెంట్స్, పూర్వపు విద్యార్థులు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను వీక్షకులను ఆనందింపచేసాయి. కార్యక్రమానికి హాజరైన అతిధులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ అంథోని మాట్లాడుతూ సెయింట్ గాబ్రియేల్ హై స్కూల్‌కు తాను ప్రిన్సిపల్‌గా ఉన్నందుకు స్కూల్ 70వ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నందుకు గర్వపడుతున్నానని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే చదువుకు, క్రమశిక్షణకు మారుపేరు గాబ్రియేల్ స్కూల్ అని అన్నారు. ఈ స్కూల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు అనేక రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. జీవితంలో ఉన్నత స్థానంలో నిలబడడం ఎంత ముఖ్యమో సమాజం పట్ల సేవాభావాన్ని కూడా కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకే కేంద్రం బడ్జెట్ భరోసా

ఎఐటీయుసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బడా కార్పొరేటర్ శక్తులకే కేంద్ర బడ్జెట్ భరోసాగా నిలుస్తుందని ఐఐటీసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి ఎద్దేవా చేశారు. హనుమకొండ ఆదివారం బాలసముద్రంలో గల ఏఐటియుసి హనుమకొండ జిల్లా సమితి కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ పేదప్రజల నడ్డివిరిచి బడాకార్పొట్ శక్తులకు భరోసానిచ్చిందని వేతన జీవులకు ఎలాంటి బడ్జెట్ కెటాయించలేదన్నారు. ఏఐటీయూసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కు రాజుగౌడ్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా ఉందని, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

కోటగుళ్ళలో చింతగూడెం విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర



నవతెలంగాణ-గణపురం

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం చింతగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా ఆదివారం కోటగుళ్ళను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వారికి కాకతీయులు నిర్మించిన కోటగుళ్ల చరిత్రను వివరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫొటోలు, వీడియోలు చిత్రీకరించుకున్నారు. విద్యార్థుల వెంట ప్రధానోపాధ్యాయులు కోరగట్ల రవీందర్ ఉపాధ్యాయులు పర్వతాల సతీష్ కుమార్ రౌతు రాజు, అమిరిశెట్టి సారంగపాణి తదితరులు ఉన్నారు.

నేడు 'ప్రజావాణి' రద్దు : జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర



నవతెలంగాణ -ములుగు

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేడు రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రజావాణి రద్దు చేసినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు గమనించి ప్రజావాణి దరఖాస్తులతో నేడు కార్యాలయానికి రావొద్దని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

కొనసా..గుతున్న మినీ మేడారం జాతర పనులు

సందర్శకులకు తప్పని ఇక్కట్లు ..జాతరకు ఇంకా10 రోజులే..

నవతెలంగాణ -తాడ్వాయి

ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే మినీ మేడారం జాతరకు సందర్శకులు ముందస్తుగానే అధిక సంఖ్యలో వచ్చి దర్శించుకుంటున్నారు. సంక్రాంతి పండుగ నుంచే సందర్శకుల తాకిడి పెరిగింది. మినీ మేడారం జాతర సౌకర్యాల అభివృద్ధి పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే అన్న చందంగా మారింది. అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.5.33కోట్లు మంజూరు చేసింది.కొన్ని శాఖల పనులు మొదలుకాగా మరికొన్ని శాఖల పనులు ఇప్పటి వరకు మొదలే పెట్టలేదు. మినీ మేడారం జాతరకు ఇంకా 10 రోజులు మాత్రమే ఉందితీ గత నెల జనవరి 24న జాతర అభివృద్ధి పనులపై మంత్రులు కొండ సురేఖ, సీతక్క వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి



ఫిబ్రవరి 3 అంటే రేపటి వరకు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కానీ, పనులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. జాతరకు వచ్చే ప్రజలకు అత్యంత ప్రాధాన్యత సంచరించుకునే ఘట్టం జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించడం. ఎంతో దూరం నుండి వచ్చిన వారు జంపన్న వాగులో పుణ్య స్థానాలు ఆచరించి తలనీ



లాలు సమర్పించిన తర్వాత వనదేవతలను దర్శించుకుంటారు. కానీ, జంపన్న వాగులో నీరు లేదు. బ్యాటరీ ఆఫ్ టాప్స్ సరైనన్ని లేవు. దీంతో సందర్శకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో పంట పొలాలలో బోర్లు వేసుకున్న రైతులు కొందరు స్నానానికి నీళ్లను విక్రయిస్తున్నారు. అలాగే దుస్తులు మార్చుకోవడానికి గదులు లేక మహిళా సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జంపన్న వాగుపై దుస్తులు మా





ర్చుకునే గదులు ఏర్పాటు చేసి, ఇతర సమస్యలు పరిష్కరించాలని సందర్శకులు కోరుతున్నారు. అలాగే జాతరలో నిత్యవసర సరుకులు, మన దేవతల పూజా సామాగ్రి తదితర వస్తువులను సరైన రేట్లకు అమ్మేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని కోరుతున్నారు.



బైండింగ్ వైరు ఏర్పాటు చేయొద్దు...

- ములుగు సీఐ వి శంకర్, ఎస్సై సీహెచ్ వెంకటేశ్వరవు

నవతెలంగాణ- ములుగు

రైతులు వ్యవసాయ పంటలను అడవి పందుల నుంచి రక్షణ కోసం బైండింగ్ వైర్లు ఏర్పాటు చేయడం సరైంది కాదని, ఇతర మార్గాలను ఎంచుకొని పంట చేనులను రక్షించుకోవాలని ములుగు సీఐ డి శంకర్, ఎస్సై సీహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం ములుగు మండలం అబ్బాపూర్, శ్రీరాములపల్లి, కుమ్మరిపల్లి, భానాలపల్లి గ్రామాల శివారు పలు పంట పొలాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. అడవి పందుల నుండి రక్షించు కోవాలనే ఉద్దేశంతో బైండింగ్ వైర్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో ఇటీవల జాకారానికి చెందిన ఓ మహిళ చనిపోయిన విషయం గుర్తు చేశారు. ఎవరు కూడా బైండింగ్ వైర్ అమర్చి ఉంచడం వల్ల వేటగాళ్ళు కూడా కరెంట్ పెట్టె అవకాశం ఉంటుందని అన్నారు. పంట చేనుకు బైండింగ్ వైర్ అమర్చొద్దని సూచించారు. వేటకోసం ఎవరైనా కరెంట్ పెట్టినట్లు తెలిసినా, పంట రక్షణ నెపంతో ఎవరైనా విద్యుత్ పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లతో ప్రమాదాలు సృష్టిస్తే చర్యలు

ఎస్ఐ అచ్చ కమలాకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

పంట పొలాలల్లో, అడవుల్లో కరెంట్ తీగలు అమర్చి మనుషులకు ప్రమా దాలు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ కమలాకర్ అన్నారు. ఆదివారం పస్రా పోలీస్ స్టేషన్‌లో పాత నేరస్థులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. కొం దరు పంట పొలాలకు రక్షణ నిమిత్తం, మరికొంత మంది వన్యప్రాణులను వేటా డేందుకు కరెంట్ తీగలు, ఉచ్చులు అమరుస్తున్నారని అన్నారు. వాటివల్ల మను షుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ తీగలకు బదులు ప్రత్యా మ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అన్నారు. ఎవరైన కరెంటు వైర్లు, ఉచ్చులు పంట పొలాల వద్ద పెడితే తమకు సమాచారం అందించాలని అన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ఐ అచ్చా కమలాకర్ అన్నారు. ఆదివారం పస్రా చౌరస్తాలో డ్రంకన్‌డ్రైవ్ చేప ట్టి ఎస్ఐ మాట్లాడారు. ప్రతిరోజు డ్రంకన్‌డ్రైవ్ చేపడతామని చెప్పారు. అలాగే ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్సై తాజుద్దీన్



నవతెలంగాణ-ఏటూర్‌నాగారం

ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా దేవాలయం ఆవరణలో ఆదివారం వరంగల్‌కు చెందిన దాత్రో ఆర్థో పెడిక్ సైకియాట్రి జనరల్, న్యూ వన్ అపోలో ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సై ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. వైద్య శిబిరంలో 250మందికి రూ.1,50,000 విలువైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అంబటి విజయ్‌కుమార్, దేవులపల్లి నమ్రత రామారావు, సాయిబాబా దేవాలయ కమిటీ చైర్మన్ పెండాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ అర్చకులకు నంది పురస్కారాలు



నవతెలంగాణ-ఏటూర్‌నాగారం/మంగపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడలో ఆదివారం నిర్వహించిన స్వామి వివేకా నంద జయంతి ఉత్సవాల్లో అర్చక రంగంలో సేవలందించిన వారికి తెలుగు వెలుగు జాతీయ స్వచ్ఛంధసేవా సంస్థ వారు నంది పురస్కారాలు అందజేశారు. ఏటూరునాగారం గ్రామానికి చెందిన షిరిడి సాయిబాబా దేవాలయం అర్చకులు భాను ప్రకాష్ శర్మ, సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు నాగేశ్వరరావు శర్మ, మంగపేట మండలం శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం అర్చకుడు ముక్కామల రాజశేఖర్‌శర్మ నంది అవార్డులు అందుకున్నారు. కాగా గ్రామ ప్రజలు ఆలయ అర్చక కమిటీ సభ్యులు సంతోష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌శర్మ మాట్లాడుతూ.. తనకు నంది పురస్కారం రావ డం మరింత బాధ్యతను పెంచిందన్నారు. మల్లూరు హేమాచల క్షేత్రానికి తరలి వచ్చే సందర్శకులకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందిస్తానని తెలిపారు.

ఘనంగా 'సాత్విక్' జన్మదినం



నవతెలంగాణ- ములుగు

హైదరాబాద్, కొంపెల్లి లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కుమారుడు సాత్విక్ జన్మదినోత్సవం సందర్భంగా తన స్వగృహం లో కుటుంబ సభ్యులతో జన్మదిన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తండ్రికి తగ్గ తనయుడిగా కీర్తిని గడించి, మానవతా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సాత్విక్‌ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క వ్యక్తిగత సహాయకులు అందరూ పాల్గొన్నారు.



'ఎంజీఎం' విద్యార్థికి బెస్ట్ ఫర్ ఫార్మర్ బహుమతి

నవతెలంగాణ -గణపురం

అబాకాస్ స్టేట్ లెవెల్‌లో ఎంజీఎం హై స్కూల్ విద్యార్థికి బెస్ట్ ఫర్ ఫార్మర్ బహుమతి సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ గ్యాధంగి సతీష్ తెలిపారు. విద్యార్థులకు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపించడానికి ఏటా మండల, జోనల్, రాష్ట్రస్థాయిలో అబాకస్ పోటీలు నిర్వహిస్తారన్నారు. ఇందులో భాగంగా ఆదివారం హైదరాబాద్ కూకట్ పల్లి లోని పీఎస్‌ఎం హైస్కూల్‌లో స్టేట్ లెవెల్ అబాకస్ సీనియర్-2 కాంపిటీషన్‌లో ఎంజీఎం హైస్కూల్ విద్యార్థి మంద సాన్వి (ఐదవ తరగతి) పాల్గొని బెస్ట్ ఫర్మార్ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్, పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమా దేవి, శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయులు అభినందించారు.



మహంకాళీ బీరప్ప ఆలయానికి భూమి పూజ

నవతెలంగాణ-మహదేవపూర్

అఖిల భారత యాదవ సంఘం కాటారం మండలం గారేపల్లి అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి బీరప్పస్వామి నూతన గుడి నిర్మాణం కోసం భూమి సంఘం అధ్యక్షులు తోట్ల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. యాదవ సంఘం సభ్యులు, ప్రజలు, పలువురు ప్రజాప్ర తినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఐక్యపత్యంతో గుడి నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం మండలంలోని యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు



మొబైల్ వినియోగంపై అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం సూరారం గ్రామంలో ఆదివారం నిర్మాణ్ నాస్కాం ఫౌండేషన్ నిర్వహిస్తున్న 'డిజిటల్ లిటెరసి-ఫినాన్షియల్ లిటెరసి' ప్రోగ్రాం ద్వారా మహిళలకు, రైతులకు, యువతకు మొబైల్ వినియోగం, ఆన్లైన్ ద్వారా జరిగే మోసాల పట్ల అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు బ్యాంకింగ్ సేవలను ఉపయోగించుకోవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకుని లబ్ధిపొందాలని సూచించారు. గ్రామ ఉన్నత పాఠశాలలో 8, 9,10వ తరగతి విద్యార్థులకు డిజిటల్ ఎడ్యు కేషన్‌పై వివరించారు. మత్తు పదార్థాలు, ఆన్లైన్ మోసాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని వివరించారు. నిర్మాణ్-నాస్కాం ఫౌండేషన్ ప్రతినిధులు వరప్రసాద్, లక్ష్మీనారాయణ, రాజశేఖర్ చల్ల, భాస్కర్, సందీప్, సృజన్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో దళితులకు అన్యాయం

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బడ్జెట్ 2025-2026లో దళితులకు తీవ్ర అన్యాయం చేశారని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్ విమర్శించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 50, 65,345తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టారని, అది అంకెల్లో తప్ప ఆచరణలో దళితుల అభివృద్ధి శూన్యంగా ఉందన్నారు. దేశంలో 20కోట్ల జనాభా కలిగిన దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. 20శాతం జనాభా కలిగిన దళిత లకు 16శాతం కేటాయింపులు జరిగాయన్నారు. గత పదేళ్లుగా దళి తుల బ డ్జెట్‌ను దళితేతరులకు ఖర్చు పెట్టిందన్నారు. దళితుల విద్యా, వైద్యం, ఉ పాధి, మంచినీటి సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యుత్ దీపాల సౌ కర్యం కోసం, దళితుల బడ్జెట్‌ను ఖర్చు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయకపోవడం వల్ల దళితులకు జనాభా దా మాషా ప్రకారం నిధులు కేటాయించడటం లేదన్నారు. దశాబ్దకాలంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం దళితుల కోసం కేటాయించిన బడ్జెట్‌ను, ఖర్చు చేసిన నిధులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు.

'తెల్ల బంగారం' చేతికొచ్చేనా ?

- కూలీల కొరతతో పత్తి రైతులకు తిప్పలు

చెట్లపైనే రాలిపోతున్న పత్తి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈ ఏడాది అధిక వర్షాల కారణంగా పత్తి పంట దెబ్బ తినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అరకొరగా పండిన పత్తి తీయడానికి కూలీల కొరత కారణంగా వందల ఎకరాల్లో పత్తి చెట్లపైనే రాలిపోతుండటంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఈ ఏడాది మండలంలో 3,789, మహాముత్తారం మండలంలో 7,889, కాటారం మండలంలో 8,978 వేల ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంట సాగు చేశారు. ఇప్పటి వరకు మొదటి విడత మాత్రమే పత్తి తీశారు. తర్వాత పత్తి తీసేందుకు కూలీల కొరత రైతులను తీ వ్రంగా వేదిస్తోంది. ఒకవైపు పత్తి పంటకు మార్కెట్‌లో సరైన గిట్టుబాటు ధర అబిందక ఆందోళన చెందుతుంటే మరోవైపు పంట చేనులోనే చెట్లపై కారిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాడు. చెట్ల పైనే పత్తి పొగ మంచుకు తడిసి ఎండకు



ఎండిపోవటంతో రంగు మారుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి తీతకు కూలీలు ఆసక్తి చూపడం లేదని కేజీకి రూ.25నుంచి రూ.30 ఇస్తామన్నా రావడం లేదని రైతులు చెపుతున్నారు. రోజుకు రూ.400 కూలీ ఇస్తామన్నా వచ్చేవారు లేరని వాపోతున్నారు. ఒకవైపు మిర్చి కోతలు, మరోవైపు యాసంగి బాట్లు ఉండటంతో పత్తి తీసేందుకు కూలీలు వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొదటి విడతలో ఎకరానికి 3 నుంచి 5 క్వింటాళ్లు కాగా, రెండోసారి. 4 నుంచి 6 క్వింటాళ్లు వచ్చే అవకాశం ఉన్నా తీపేందుకు కూలీలు లేక పంట చేనులోనే పాడైపోతుందని వాపోతున్నారు.

గిట్టుబాటు ధర రావడం లేదు

మార్కెట్లో నాణ్యమైన పత్తికి కూడా ధర లభించడం లేదు. ఈ ఏడాది " ఎకరాలలో పత్తి సాగు చేశా అధిక వ ర్షాల కారణంగా దిగుబడి తగ్గింది. రెండు ఎకరాల్లో పత్తి తీశాం. ఇంకా మూడు ఎకరాలలో చెట్లపైనే కారిపోతుంది. కేజీకి రూ. 30 ఇస్తామన్న కూలీలు రావడం లేదు. ఈ ఏడా ది పెట్టుబడి వచ్చే పరిస్థితి కూడా లేదు.

– రామయ్య మహాముత్తారం రైతు

పత్తి రాలిపోతోంది..

ఈ ఏడాది రెండు ఎకరాలలో సాగు చేసిన పత్తి కూరీల కొరత కారణంగా చేనులోనే పత్తి దాలిపోతుంది. మూడో విడత పత్తి తీయాల్సి ఉంది. కూలీలు రాకపోవడంతో మేమే పత్తి తీస్తున్నాం. రోజు కూలీ రూ.400 ఇస్తామన్నా కూలీలు రావడం లేదు.

-నర్సమ్మ, మహిళా రైతు

కార్పొరేట్లకు దోచిపెట్టే బీజేపీ బడ్జెట్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ భారతదేశ సంపదను కార్పొరేట్లకు అనుకూలంగా సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పస్రా పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ రైతు వ్యతిరేక బడ్జెట్ అని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నా ఇంతవరకు బడ్జెట్‌లో ఊసే లేదని విమర్శించారు. బీమా రంగంలో 100శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం ద్వారా ఎల్ఐసీ లాంటి బీమాసంస్థలు నష్టపోతాయని, ఇది దేశ ప్రజలకి తీరని నష్టమని అన్నారు. రూ.50లక్షల కోట్ల బడ్జెట్‌లో అత్యధిక భాగం కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని అన్నారు. విద్య, ఉపాధి అవకాశాలకు సరైన నిధులు కేటాయింపు లేదని అన్నారు. దేశం వృద్ధి చెందాలంటే 8శాతం జీడీపీ సాధించాలన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచే విధంగా బడ్జెట్ లేదని ద్రవ్యోల్బణం పెరిగి సామాన్యుడిపై ప్రత్యక్ష పరోక్ష భారాలు పడి ధరలు ఆకాశాన్నంటే అవకాశం ఉందని



అన్నారు. తెలంగాణ బీజేపీ నుండి 8 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న తెలంగాణ రాష్ట్రానికి ఒరిగేది ఏమీ లేదని, బీహార్ బడ్జెట్‌గా ఉందని విమర్శించారు. బడ్జెట్‌కు వ్యతిరేకంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొదిల్ల చిట్టిబాబు, మండల కమిటీ నాయకులు గుండు రామస్వామి, కొట్టే కృష్ణారావు, అంబాల పోషాలు, మంచాల కవిత, శాఖ కార్యదర్శి శ్రీరామోజు సువర్ణ, సామ మహేష్, చల్ల పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై వివక్ష తగదు

- కేంద్ర మంత్రులు తెలంగాణ ప్రజలకు క్షేమమని చెప్పాలి
- రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య

నవతెలంగాణ -ములుగు

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణను వివక్షకు గురి చేయడం దారుణమని యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త సమావేశంలో సూర్య మాట్లాడారు. కేంద్రం తెలంగాణకు అన్ని రంగాల్లోనూ తీరని అన్యాయం చేసిందన్నారు. ఏ రంగానికి కూడా ఆశించిన మేర నిధులు కేటాయించకుండా వివక్ష చూపించిందని విమర్శించారు. ములుగులోని గిరిజన యూనివర్సిటీకి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని, రెండు బీఏ కోర్సులతో తాత్కాలిక భవనంలో నడుస్తున్న యూనివర్సిటీకి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ కింద ఆశించిన మేర తెలంగాణకు నిధులు కేటాయించలేదని అన్నారు. ఉపాధి హామీని పట్టించు



కోకుండా నిర్వీర్యం చేస్తున్నదని అన్నారు. 8మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి రాష్ట్రానికి తెచ్చిందేమీ లేదని మండిపడ్డారు. రాష్ట్ర బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ సభ్యులు మల్లాడి రామ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బీసీ సెల్ అధ్య క్షుడు వంగ రవియాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్సార్‌ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్‌యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి కుమార్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నేపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్‌ఎం ఇండస్ట్రీస్ రైస్ మిల్ ప్రారంభం

వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన ఏఆర్‌ఎం రైస్ మిల్‌ను ఆదివారం మంత్రి సీతక్క తనయుడు, యూత్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కుమార్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్ , బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ, ములుగు మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.



లక్షల డప్పులు-వేల గొంతుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- ములుగు

ఈనెల 7న హైదరాబాదులో జరగబోయే లక్షల డప్పులు వేల గొంతుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణను ఆదివారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జిల్లా నుంచి ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలించాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఇన్‌చార్జి ఇరుగు పైడిమాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్‌మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, జిల్లా కార్యదర్శి కడపక శ్యామ్యూమ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మాదిగల సాంస్కృతిక ప్రదర్శన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. కట్ల శంకరయ్య,ఆలూరు మురళి, దూడపాక దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరుముళ్ళ ఎల్లస్వామి,అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు మహేష్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : ఈనెల 7న జరగబోతున్న లక్ష డప్పులు వేల గొం తుకలు మహా ప్రదర్శన పోస్టర్‌ను మహదేవపూర్ మండల ప్రెస్ క్లబ్ ఆవరణలో ఆదివారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆవిష్కరించారు. మండలంలోని కాళేశ్వరం గ్రామంలో కూడా పోస్టర్ ఆవిష్కరించారు. ఎంఎస్పీ మండల అధ్యక్షులు జిల్లాల నాగరాజు, మండల యువసేన అధ్యక్షులు మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ధర్మయ్య, దుర్గయ్య, మండల ఉపాధ్యక్షులు భాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు సదానందం, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

25 సంవత్సరాల క్రితం కలిసి చదువుకున్న పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక కెమిస్ట్రీ భవన్‌లో ఘనంగా, ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామ ఉన్నత పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థినివిద్యార్థులు అందరూ కుటుంబాలతో సహా నిర్వహించిన ఈఆత్మీయ సమ్మేళనంలో భాగస్వాములయ్యారు. పూర్వ విద్యార్థులంతా ఆడిపాడి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారికి విద్యాబోధన చేసిన సంగీ రాములు, నర్సింహారెడ్డి, నామాల సత్యనారాయణ, నర్సింహులు తదితర ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కన్వీనర్లు క్రాంతికుమార్, కుమార్, రామకృష్ణ, కొయ్యడ రాధిక, సుమతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సాయం అభినందనీయం
- ఎంఈఓ నర్సయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



గూడూరు ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల కలయిక అపూర్వంగా మారింది. గూడూరు ఉన్నత పాఠశాలలో 1988-90 సంవత్సరాల్లోనే పదవ తరగతి విద్యార్థినివిద్యార్థులు ఆదివారం ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకున్నారు. 35 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థుల కలయిక ఆదివారం గూడూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులతో సందడిగా మారింది. పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన గురువులను పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువుల స్ఫూర్తితో ఉన్నత స్థాయికి ఎదిగామని పూర్వ విద్యార్థులు తెలిపారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థుల సాయం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థుల స్ఫూర్తితో విద్యార్థినీ విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం సాధించి పాఠశాలకు గౌరవం దక్కించాలని సూచించారు. పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయాన్ని గ్రామస్తులు అభినందించారు. ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రూ.లక్ష 25 వేల ఎల్‌వోసీ అందజేత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ మండలం పసరమడ్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి రూ.1,25,000 వేల ఎల్‌వోసీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. గ్రామానికి చెందిన నిరుపేద గౌడ సామాజిక వర్గానికి చెందిన దూడల బాలసిద్దులు కృత్రిమ కాలు పెట్టడానికి పెద్దమొత్తంలో డబ్బులు అవసరం పడగా, నిరుపేద కుటుంబం కావడంతో, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ, రవాణ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించి రూ.1,25,00లు మంజూరు చేయించారు. అట్టి మంజూరు పత్రాన్ని ఆదివారం భాదిత కుటుంబసభ్యులకు నాగపురికిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులుమాట్లాడుతూ ఎల్‌వోసీని మంజూరు చేయించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు. అలాగే నాగపురి కిరణ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గనిపాక మహేందర్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చిర్రా సత్యనారాయణరెడ్డి, కొన్నె మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడల సిద్దయ్యగౌడ్, పసర మడ్ల గ్రామ శాఖ అధ్యక్షులు కుర్రెముల రవి కుమార్, దేవుల పల్లి నారాయణ. గుజ్జుల మధు కుర్రెముల పరుశుములు, కుర్రెముల సిద్దయ్య, సుధగాని సిద్దులు, సాధన కృష్ణ, కుర్రేముల అంజయ్య, కుర్రెముల సిద్దులు, కదరు వెంకట్ సాయిప్రసాద్, గంధమల లింగయ్య, సూధగని అంజయ్య దూడల రాజు కుర్రెముల శ్రీనివాస్, కుర్రెముల తిరుపతి, మధనగిరి శంకర్, కుర్రెముల బాలరాజు, కుర్రెముల చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పీవీఆర్ పాఠశాలలో..
సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం లోని వనపర్తి గ్రామ సమీపంలోని పీవీఆర్ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా ఆదివారం వేద పండితులైన బ్రాహ్మణోత్తములచే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు వారి చిన్నారులతో పాల్గొని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మూడు నాలుగు సంవత్సరముల లోపు 36 మంది చిన్నారులు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ శ్రీలతరెడ్డి, కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీలత, పుష్పలత, రాధిక, మంజుల, ఆంజుల, శ్రావణి, రమేష్, అశోక్, రవి కుమార్, నరసయ్య, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వేద పండితులు నరేష్ శర్మచే ఈకార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు..

ఎంఎస్‌ఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని సిరిపురం గ్రామంలో గౌరవ మంద కృష్ణ మాదిగ అదేశల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం సిరిపురం ఎంఎస్‌ఎఫ్ గ్రామ కమి టీని ఎన్నుకున్నారు. ఎంఎస్‌ఎఫ్ గ్రామ శాఖ అధ్యక్షులుగా చీటకోరు సతీష్ మాదిగను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, మండల సహయ కార్యదర్శి సందేన రమేష్ మదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రచార కార్యదర్శి సీత అనీల్ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ నాయకులు శివ్వి శేఖర్ మాదిగ, సందేన చందు మాదిగ, సందేన కరుణాకర్ మాదిగ, సందేన సుకుమార్ మాదిగ, చిన్ను మాదిగ, సందేన చందు మాదిగ, గంపల కార్తీక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు డప్పులు పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల కేంద్రంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు స్టేషన్‌ఘన్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఆర్థిక సహకారంతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి డప్పుకళా కారులకు డప్పులు, పంపిణీ చేశారు. ఈసందర్భంగా స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య. మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న వేయి గొంతులు లక్ష డప్పులు ప్రదర్శన విజయవంతం చేయడం కోసం ఆదివారం జఫర్‌గడ్ మండల కేంద్రం సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు ఇతర పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు. మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించేంతవరకు దీక్షలు విరమించేది లేదు



- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే దీక్షలు

నవతెలంగాణ-జనగామ

బాణాపురం హైవే రింగ్ రోడ్డుపై అండర్ ప్రాస్ బ్రిడ్జి నిర్మించేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు బూడిది ప్రశాంత్, సీపీఐ(ఎం) పట్టణ నాయకులు పాము భిక్షపతిలు స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులుగా తలెత్తిన హైవే రింగ్ రోడ్డుపై అండర్ ఫ్లస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి 10వ రోజుకు చేరుకున్నాయి. ఈదీక్షలను సీపీఐ(ఎం) నాయకులు బూడిద ప్రశాంత్, పాము భిక్షపతి లు ప్రారంభించారు. ఈదీక్షల్లో కొండ వరలక్ష్మి, గజ్వేల్లి మానస, నామోజు విజయ, కళ్లెపు స్వప్న, నాగిళ్ల పద్మ, సుంచు రజిత, బంగారం భార్గవి, ఎండీ.బిస్మిల్లా, కర్ల కంటి పావనిలు కూర్చున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హైవే రింగ్ రోడ్డుపై అండర్ ఫ్లస్ బ్రిడ్జి నిర్మించకపోతే ఇటువైపుగా వెళ్లే ప్రజలకు అనేక ఇబ్బందులు వాటిల్లు తాయన్నారు. గత పదిరోజులుగా మీప్రాంత ప్రజలు దీక్షలు నిర్వహిస్తుంటే అధికారులు, ఎమ్మెల్యే, కలెక్టర్ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అధికారులు స్పందించకపోతే అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

ఉపాధి హామీకి మొండి చేయి చూపిన బడ్జెట్..

- వ్యవసాయ కార్మిక సంఘం
  జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.50 లక్షల కోట్లు బడ్జెట్‌లో గ్రామీణ పేదలకు రాయితీలను కట్ చేసి బడా కార్పొరేట్లకు రాయితీలు ఇచ్చిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమసత్యం ఆరో పించారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం కేం ద్రంలోని చిట్యాల ఐలమ్మ స్మారక భవన్‌లో కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు, రైతాంగానికి సబ్సి డీలను తగ్గించడాన్ని వ్యతిరేకించారు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన రూ.86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్‌లో చూపించిందని, ఆహార భద్రతకు పెద్ద ఎత్తున కోత విధించిందని విమర్శించారు. ఈసంవత్సరం బడ్జెట్‌లో రూ.2.4 కోట్లు మాత్రమే కేటయించిదని, దేశంలో ఉన్న 24 కోట్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు కోలుకోలేని దెబ్బగా భావించ బడుతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. మరో పక్క ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా రూ.10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం ఆందోళన కలిగించే అంశమని, తక్షణమే ఈప్రతిపాదనలను వెనక్కి తీసుకొని సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్
  కొల్లూరి నర్సింహులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రస్తావన లేకపోవడం తీవ్ర అన్యాయంమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివకుమార్) ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలుంటేనే ప్రజలు గుర్తుకొస్తారా. ఎన్నికలు ఉన్నాయనే బీహార్ రాష్ట్రానికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు సాధించిన ఘనకార్యం ఇదా.. పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు.తెలంగాణ ప్రయోజనాలకు విలువ లేదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్ననే దక్కిందని, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్పా దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు.

బీసీ రాజకీయ యుద్ధ భేరీకి ముదిరాజ్‌ల పయనం

నవతెలంగాణ-పాలకుర్తి



వరంగల్‌లో తీన్మార్ మల్లన్న చేపట్టిన బీసీ రాజకీయ యుద్ధభేరీకి మండలంలోని ముదిరాజ్‌లు బయలుదేరివెళ్లారు. ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చిక్కుడు రాములు ఆదివారం జెండా ఊపి బీసీ రాజకీయ యుద్ధభేరి బహిరంగ సభకు బయలుదేరారు. ఈసందర్భంగా చిక్కుడు రాములు మాట్లాడుతూ తెలంగాణలో బీసీ రాజ్యాధికారం కోసం తీన్మార్ మల్లన్న బీసీలను ఐక్యం చేసి బీసీ యుద్ధభేరి కార్యక్రమాన్ని వరంగల్ పోరుగడ్డపై నిర్వహించడం అభినందనీయమన్నారు. బీసీలు రాజకీయంగా వెనుకబడి పోతున్నారని, బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలందరూ రాజకీయాలకతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

పూర్వవిద్యార్థుల ఆర్థికసాయం..

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కళ్లెం గ్రామ ంలో ఇటీవలే అకాల మరణం పొందిన కిరణ్ కుటుంబ సభ్యులను ఆదివారం పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించారు. కిరణ్ భార్య జ్యోతికి 2001-02 పదవ తరగతి పూర్వవిద్యార్థులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా భార్య జ్యోతికి రూ.50వేలు ఆర్థిక సాయం చేస్తూ మీకు ఎలాంటి సాయం కావాలన్నా మీమిత్రులం మేమున్నామనే భరోసాను ఇచ్చారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ఐవోబీ మేనేజర్‌కు వినతిపత్రం

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలోని రైతులు అన్ని అర్హతలు ఉండి రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ జరిగే విధంగా కృషి చేయాలని మండల కేంద్రంలోని ఐవోబీ చీఫ్ మేనేజర్ సంతోష్, సీనియర్ మేనేజర్ వేణుగోపాల్‌ల కు ఆదివారం బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ధీకొండ వెంకన్న, టౌన్ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, మాజీ సర్పంచ్‌లు దార్ల రామ్మూర్తి, జాటోతు హరిశ్చంద్ర నాయక్, పింగిలి శ్రీను, మాలోతు మంగ్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, కురెల్లి నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూరు



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్‌లో జరుగు లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దళిత రత్న గుండాల నరసయ్య అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పాటమ్మ రాంబాబు, సోమవరపు ఐలయ్య, మంగళపల్లి రామచంద్రయ్య నకిరా కంటి కొమురయ్య, కుంట కొమ్ము భిక్షపతి, రాయిశెట్టి ఉపేందర్ మాదిగ, వేల్పుల వెంకన్న మాదిగ, రాయిశెట్టి వెంకన్న మాదిగ, డాక్టర్ ధర్మారం నాగయ్య మాదిగ, సురేందర్ మాదిగ, ఈనపల్లి శ్రీను మాదిగ, బంధు నారాయణ, తలారి అశోక్, మంగళపల్లి సుధాకర్, పళ్ళ నాగరాజు, మహంకాళి మల్లేష్, గణపురం అనిల్, గద్దల శ్రీకాంత్, ధర్మారం సుధాకర్, ఈదురు యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజ్ఞోత్సవంలో సత్తా చాటిన చిక్కులోనిగూడెం విద్యార్థులు

విజేతలకు మెమొంటోస్, సర్టిఫికెట్స్ ప్రధానం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలో ఎఫ్ఎల్ఎన్ ప్రజ్ఞోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. మండల కేంద్ర ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో మండలస్థాయి ఎఫ్ఎల్ఎన్ ప్రజ్ఞోత్సవం- పోటీలు" . మండల విద్యా శాఖ అధికారి (ఎంఈవో) పడాల విష్ణుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. మండలం లోని చిక్కులోనిగూడెం విద్యార్థులు సత్తాచాటారు. ప్రజ్ఞోత్సవంలో మండల పరిధిలోని 22 ప్రాథమిక పాఠశాలల నుండి దాదాపు 250 మంది విద్యార్థులు, 50 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గణితం క్విజ్, డ్రాయింగ్ అండ్ పేయింటింగ్, కథలు చెప్పడం, చదవడం, రాయడం, స్పెల్ విజార్డ్, సోలో సాంగ్స్, స్కిట్స్, గ్రూప్ డ్యాన్స్ వంటి పలుఅంశాలలో పోటీలు నిర్వహించగా విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను చాటుకున్నారు. ఆదివారం ప్రజ్ఞోత్సవంలో పాల్గొన్న చిక్కులోనిగూడెం విద్యార్థులు మాథ్స్ క్విజ్‌లో ప్రథమ స్థానంలో దేవరబోయిన సాత్విక, చిక్కుడు మధు, డ్రాయింగ్, పెయింటింగ్‌లలో ద్వితీయ స్థానంలో దేవరబోయిన యశ్వంత్, ఇంగ్లీష్ రైటింగ్‌లో ప్రథమ స్థానంలో దేవరబోయిన సాత్విక, స్టోరి టెల్లింగ్‌లో ద్వితీయ స్థానంలో దేవరబోయిన సాత్విక, రీడింగ్‌లో చిక్కుడు లక్ష్మీ ప్రియ, సోలో సాంగ్‌లో చింతల రిషికలు చక్కటి ప్రతిభను కనబరిచారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎంఈవో విష్ణుమూర్తి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్, శ్రీలతలు, మెమొంటోస్, సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు తాళ్ళపల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తమ పాఠశాల కీర్తిని ఇనుమడింప చేసిన విద్యార్థులను, వారిలో ఆత్మస్థైర్యం నింపి వారి విజయానికి మార్గనిర్దేశనం చేసిన సహచర ఉపాధ్యాయులు గూడెల్లి కృష్ణ, విద్యార్థులను ప్రోత్సహించి, సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్

నవతెలంగాణ-బయ్యారం:



ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తపేట, గంధంపల్లి, సింగారం గ్రామంలో ఆదివారం లక్ష డప్పులు - వేల గొంతుల గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా న్యాయ బద్ధంగా మనకు రావాల్సిన సమాన వాటాను ఏబీసీడీ వర్గీకరణ చేసి రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఫిబ్రవరి 07 న హైదరాబాద్ నడిబొడ్డున జరగబోయే లక్ష డప్పులు వేల గొంతులు భారీ సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు పుల్లూరి బాలరాజు, పేరెల్లి నర్సయ్య, గంట శ్రీనివాస్, సోమవరపు రవి, మండల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

నివాళులర్పించిన ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వర్‌రావు ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. మృతదేహాన్ని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. హెడ్ కానిస్టేబుల్ మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండాలి

- పశు వైద్య, పశు సంవర్ధక శాఖ
  సహాయ సంచాలకులు భూసాని వెంకన్న
- జీఎంపీఎస్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు



రాజకీయ, ఆర్థిక రంగాలతో పాటు అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని పశు వైద్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు భూసాని వెంకన్న, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్‌లు అన్నారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జీఎంపీఎస్ కార్యాలయంలో 2025 జీఎంపీఎస్ నూతన డైరీని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గొల్ల కురుమలు ఐక్యత లోపం వల్లనే రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గొల్ల కురుమలు అన్ని రంగాలలో ముందుండేలా కృషి చేస్తూ రాజకీయ పదవులను దక్కించుకునేందుకు గొల్ల కురుమలు ఐక్యతగా సమిష్టి కృషి చేయాలన్నారు. గొర్రెలు, మేకల పెంపకం దారుల సమస్యల కోసం రాష్ట్రంలో అహర్నిశలు కృషి చేస్తున్న ఏకైక సంఘం గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం అని అన్నారు. గొల్ల కురుమ యువత ఇప్పటికైనా స్పందించి అన్నిరంగాలలో ముందుండేందుకు ఐక్యతతో ముందుకువెళ్లాలని సూచించారు. ఈఆవిష్కరణ కార్యక్రమంలో ప్రైవేట్ హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వల్లపు అశోక్, జీఎంపీఎస్ నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, సర్వి నాగరాజు, భూసాని యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగాలి

- నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్



ప్రజా సేవే లక్ష్యంగా కాంగ్రెస్ నాయకులు ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, నాయకులు పెదగాని సోమయ్యల జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి కేక్ కట్ చేసి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం సేవలందించే నాయకులకు గుర్తింపు తానంతట అదే వస్తుందని, ప్రజల్లో ఉండే కాంగ్రెస్ నాయకులకు పార్టీ ఉత్తమ నాయకత్వాన్ని అందిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కష్టపడ్డ నాయకులకు మంచి స్థానం లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, పాలకుర్తి కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, ఎఎంసీ డైరెక్టర్ అచ్చిరెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజేష్ నాయక్, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్‌యాదవ్, కాంగ్రెస్ నాయకులు రామచంద్రయ్య, సురేందర్‌రెడ్డి, మహేందర్, దొంగరి శంకర్, గంజి ప్రసాద్‌రెడ్డి, వెంకన్న యాదవ్, భాస్కర్ రెడ్డి, వెన్నెం సోమిరెడ్డి, కిషన్ యాదవ్, వెంకట్ రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్, రామ్మోహన్‌రెడ్డి, ముద్దసాని సురేష్, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన బీసీలకు సీట్లు కేటాయించాలి

- జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ
- నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మరిపెడ



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ప్రాతిపధికన సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ అన్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల అధ్యక్షులుగా దిగజర్ల ముఖేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల మునేష్, మరిపెడ పట్టణ కమిటీ అధ్యక్షులుగా దేవరశెట్టి లక్ష్మీనారాయణలను నియమించి నియామాక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా వున్న బీసీలకు చట్ట సభల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి తగు స్థానాల్లో పోటీ చేసేలా అవకాశం కల్పించి బీసీలకు సముచిత న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు టి.మురళీధర్‌స్వామి, జిల్లా నాయకులు తోట లాలయ్య, గంధసిరి కృష్ణ, గంగరబోయిన రమేష్‌లు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసారు.

వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహ పునఃప్రతిష్టాపన

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండలంలోని మడిపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్టాపన వేడుకలు శని,ఆదివారాల్లో కనుల పండుగగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు నాగేశ్వరశర్మ, నరసింహమూర్తి, రాంబాబు, సోంబాబు శర్మల ఆధ్వర్యంలో హోమాలు, అర్చనలు అభిషేకాలు, గణపతి పూజ విశ్వక్సేన పూజలు నిర్వహించారు. గతంలో శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని నూతనంగా అలంకరించి విగ్రహాలను నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు హోమాలు సీతారామస్వామి కళ్యాణాన్ని గురువయ్య ఆధ్వర్యంలో విద్యాసాగర్-వాణిశ్రీ దంపతుల సహకారంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం రావుల అశోక్ రెడ్డి పరపతి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు మహన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆదివారం సాయంత్రం గ్రామంలో స్వామివారి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు రామసహాయం కిషోర్‌రెడ్డి, వట్టే మహేష్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, మహబూబ్ రెడ్డి, వెంకటేశ్వర్ల రెడ్డి, నలుగురి రామలింగం, రాములు, సంపత్, మోతే అశోక్‌రెడ్డి, కేతిరెడ్డి నరసింహారెడ్డి, మోహన్‌రెడ్డి, జగన్‌తోపాటు అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
సోమవారం ఫిబ్రవరి 03, 2025 www.navatelangana.com



పేదరికాన్ని కాదు పేదల్ని నిర్మూలించే బడ్జెట్ కావాలి

- ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి

నవతెలంగాణ-మహబూబాబాద్

పేదరికాన్ని కాదు పేదలని నిర్మూలించే బడ్జెట్ కావాలనే కేటాయింపులకు ఖర్చులకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉందని, దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి దుడ్డేలా రామ్మూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రం హనుమంతరావునగర్ స్తూపం వద్ద చీపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-2026 బడ్జెట్‌లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అంకెల్లో తప్ప ఆచరణలో దళితుల అభివృద్ధికి చేసింది శూన్యమేనని విమర్శించారు బడ్జెట్‌లో దళితులకు జరిగిన అన్యాయంపై కేవీపీఎస్ కార్యకర్తలతో కలిసి నిరసన చేపట్టారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు చీపిరి యాకయ్య దైద సురేందర్‌నాథ్ నూనె శ్రీనివాస్, పిట్టల ఉపేందర్, చిన్ని ఉపేందర్, బేతమల్ల వెంకటాద్రి, వీరభద్రం, ఉస్మాన్, అక్కిరపల్లి రమేష్, మాదాసు శ్రీను, జగన్నాథం, శంకర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) రాస్తారోకో

నవతెలంగాణ-గార్ల:



పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం చేకూర్చే బడ్జెట్ అని సీపీఐ(ఎం) జిల్లా శాఖ కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ మాత్రం పేదలకు, కార్మికులకు, మధ్యతరగతికి చెందిన వారికి ఉపయోగకరంగా లేదని ఆవేదన వెలిబుచ్చారు. గత పదేండ్లుగా ప్రధాని నరేంద్రమోడీ పాలనలో అన్ని రకాలుగా నష్టపోయిన రాష్ట్ర ప్రజలు, కార్మికులను బిజెపి పార్టీ మూడవ సారి ముచ్చటగా మోసం చేసిందని మండి పడ్డారు. అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అంబటి వీరాస్వామి, ఎస్‌కే.మౌలానా, జి.వీరభద్రం, వి.వీరభద్రం, టి.నాగేశ్వర్‌రావు, ప్రవీణ్, రాంబాబు, కోటయ్య, భాషా, సాయి, రాజేష్, వెంకన్న ఎల్లయ్య, రాము, నవీన్, శ్యాం తదితరులు ఉన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో పేదలకు పెద్ద పీట వేయాలి

సీపీఐ(ఎం)పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్..

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్ర బడ్జెట్‌లో పేదలకు పెద్దపీట వేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం పాత కలెక్టర్ ఆఫీస్ ఏరియా కాలనీ శాఖ సమావేశం బానోతు నాగేష్ అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి సీతారాంనాయక్ హాజరై మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర బడ్జెట్ లో పేదలకు పెద్దపీట వేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వాల వాటాలను కూడా పెంచాలని, బడ్జెట్‌లో ప్రజలకు కనీస అవసరాలు అయినా విద్య, వైద్యం మీద అధిక శాతం బడ్జెట్ ని కేటాయిస్తే నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్యం అంది ప్రజలు కనీస అవసరాలు అయినా తీరుతాయన్నారు. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శి భూక్యా రాజేష్, సురేష్, రవి, రమేష్, సావిత్రి హిమబిందు, యాకాంబరం, వెంకటేష్, ఉపేందర్, లింగ,తదితరులు పాల్గొన్నారు.

బేతోలు సీపీఐ(ఎం) పార్టీ నూతన కమిటీ ఎన్నిక


నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు సీపీఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శిగా ఏనుగంటి వెంకన్న, సహాయ కార్యదర్శిగా పూసపాటి నరేష్ తో పాటు 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నట్టు సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్, ఆరవవార్డు ఇన్‌ఛార్జ్ మహమ్మద్ రజాక్ తెలిపారు. బేతోలు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి సీపీఐ(ఎం) పార్టీ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి సహాయ కార్యదర్శి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు నిర్వహించేది ఎర్రజెండా సీపీఐ(ఎం)పార్టీ ఒకటే అని, కష్టజీవులకు అండగా ఉంటూ నిరంతరం బడుగు బలహీన వర్గాల అణగారిన ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేస్తున్న పార్టీ పేద ప్రజల పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం బేతోలు గౌరవ అధ్యక్షులు యూసుబ్, ఎనుగంటి రామన్న, నరేష్, ఎడబోయిన శ్రీను, ఎల్లయ్య, నవీన్, భాస్కర్, రమేష్, బాబు, రఫీ, సీతారాం, బాబుమియా వెంకన్న, శ్రీను, యాకన్న, జెనీ, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

పాలేరును చితక బాదిన మాజీ ఎమ్మెల్యే సతీమణి

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలం లోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సతీమణి లక్ష్మీ పాలేరు ధరస్సోత్ యాకు సక్రమంగా రోజు పొలం పనికి, ఇంటి పనికి రావడం లేదని ఆదివారం పాలేరు ఇంటికి పోయి చితకబాదగా అవమానంతో క్రిమిసంహారక మందు తాగి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల్లోకి వెళితే సదరు మాజీ ఎమ్మెల్యే సతీమణి లక్ష్మమ్మ పాలేరులను (జీతగాళ్ళను) తరచూ పని పేరుతో ఇబ్బందులు గురిచేస్తుందని సమాచారం. ప్రస్తుతం పని చేస్తున్న సదరు పాలేరు చాలా సంవత్సరాల నుంచి మాజీ ఎమ్మెల్యే దగ్గర పాలేరుగా పనిచేస్తున్నాడు. ఒంట్లో నలతగా ఉండడం.ఒంట్లో నలతగా ఉండడంతో ఆదివారం పనికి వెళ్లలేదు. దీంతో లచ్చమ్మ పాలేరు ఇంటికి వెళ్లి నానా దూర్భాషలాడుతూ తీవ్రంగా కొట్టడంతో అవమానంతో క్రిమిసంహారక మందు తాగాడు.

కార్యకర్తలను కాపాడుకుంటాం

- మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర:



పార్టీ కార్యకర్తల కుటుంబాలను అన్ని విధాల కాపాడుకుంటామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండలంలోని పోచారం, చిన్నవంగర గ్రామాలకు చెందిన మద్దెల సోమ లక్ష్మి (80), మచ్చ అశోక్(28)లు వేరువేరు కారణాలతో ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం ఆయన పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్, ఉపాధ్యక్షుడు రంగు మురళీ, ఏఎంసీ డైరెక్టర్ బానోతు గోపాల్‌నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కాలేరు కరుణాకర్, బానోతు వెంకన్న, జాటోతు వెంకన్న, శ్రీనివాస్, సారయ్య, యాకన్న, జలగం వెంకటయ్య, యాసారపు వీరస్వామి, రాంపాక ఐలయ్య, పబ్బతి సంతోష్, యాసారపు సోమయ్య, జలగం సుధాకర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ డబ్బులు చెల్లించాలి

- జల్లే జయరాజు, సీఐటీయూ మండల కార్యదర్శి.

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగడ్డలో రాపోలు సమ్మయ్య అధ్యక్షతన సమావేశమైన సందర్భంగా సీఐటీయూ నాయకులు జల్లే జయరాజు పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024వ సంవత్సరంలో ఉపాధి హామీ కూలీలు ఆటోలలో వెళ్లి కూలీ పనులు చేసినా ఇప్పటివరకు కూలీలకు డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు డబ్బులు చెల్లించడంలో అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న డబ్బులు చెల్లించాలని, లేనిఎడల సంబంధిత ఆఫీసు ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో ధర్నా చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో రాపోలు యాకమ్మ, భూలక్ష్మి ఆలకుంట్ల సమ్మక్క, ముద్దంగుల సరిత, రాపోలు స్వరూప , సావిత్ర సమ్మక్క, ముద్దంగుల శారద, సంపత్, సరిత, రాజు, శిరీషలు పాల్గొన్నారు.

గ్రామీణ భారతావనికి మొండిచేయి..

కార్పొరేట్ ప్రయోజనాల కోసమే...



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మోడీ ప్రభుత్వానికి దివాళ కోరుతనానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. గత బడ్జెట్ కన్నా ఐదు శాతం పెంచామని చెప్పుకుంటున్న సామాన్యులకు రావలసిన నిధులను కోత ఎందుకు విధిస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. బిజెపి, ఆర్‌ఎస్ఎస్ నేతలు తయారుచేసిన బడ్జెట్ పత్రాలను పార్లమెంట్‌లో మోడీ అమిత్ షా చదివించారని విమర్శించారు. ఈబడ్జెట్ కు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు పోరాటాలు నిరసనలు తెలియజేస్తామని ఆయన తెలిపారు.

అలువాల వీరయ్య, సీపీఐ(ఎం) నేత



విద్య, వైద్యానికి ఊసే లేదు..



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విద్య, వైద్యానికి ఊసే లేదన్నారు . ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు మెరుగైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరుతో తీసుకొచ్చిన విద్యా విధానాల్లో మార్పులు రాలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్ పెద్ద మొత్తంలో కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు.

-నందిగామ జనార్ధనచారి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి

-మైనార్టీ సంక్షేమానికి మొండి చేయి...



మైనార్టీ సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు. పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం పేదలకు మొండి చేయి చూపుతూ పెట్టుబడు దారులకు రాయితీలు పెంచిందన్నారు. దేశంలో ఆకలి దరిద్రం పేదరికం పెరగడానికి బిజెపి విధానాలు దోహదపడుతున్నాయని తెలిపారు. రూ:3350 కోట్లు కేటాయించారు. మైనార్టీ జనాభాకు సంక్షేమానికి ఆ నిధులు సరిపోవని రూ.50 లక్షల కోట్లు కోత విధించారని తెలిపారు. గతంలో కంటే ఈసారి ఎక్కువ కోత విధించాలని పేర్కొన్నారు. బడ్జెట్ పెరిగినప్పుడు నిధుల సంఖ్య పెరగాలి కదా అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతామన్నారు.

ఎస్‌కే. తాజోద్దీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు

కేంద్ర బడ్జెట్‌పై ప్రజల మనోగతం

నవతెలంగాణ-మరిపెడ

కేంద్ర ప్రభుత్వం శనివారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2025-2026 ఆర్థిక సంవత్సరానికి పెట్టిన బడ్జెట్ మరోసారి పెట్టుబడుదారులకు కొమ్ముకాసే విధంగా ఉందనే విషయాన్ని బట్టబయలు అయింది. గ్రామీణ భారతావనికి మొండి చేయి చూపుతూ పెట్టుబడుదారులకు ఎర్ర తివాచి వస్తుందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గత సంవత్సరం బడ్జెట్‌లో రూ.48 లక్షల కోట్లు ప్రవేశపెట్టగా ఈ బడ్జెట్‌లో రూ.50,65,345 కోట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టారు. ఇందులో విద్య, వైద్యం ఉపాధిరంగం వ్యవసాయం రాష్ట్రాల అభివద్ధి పైన తీసుకొచ్చిన బడ్జెట్ ఆశాజనకంగా లేదని పలువురు నుండి ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పుతామని గత ఎన్నికల్లో బిజెపి హామీ ఇచ్చిన ఆచరణానికి నోచుకోకపోవడం సిగ్గుచేటు.

మహిళా సంక్షేమానికి నిధుల కొరత ...!



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మహిళా సంక్షేమానికి నిధుల కొరత విధించిందని, సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం కోత విధించడం విడ్డూరంగా ఉంది. రక్షణ రంగానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించిన మహిళలను రక్షించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. అంతేగాక పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వాలు పనిచేయటం లేదని రోజురోజుకు పేదరికం, దారిద్రం పెరిగిపోతుందని, గర్భిణీ శిశు మరణాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నా ప్రభుత్వం దానిని నివారించడంలో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ పై ఐద్వా ఆధ్వర్యంలో నిరసన పోరాటాలు చేస్తామన్నారు.

కందునూరి కవిత, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు

నిరుపేదలకు వరం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా





- మండలంలో 1000 మందికి లబ్ధి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

భూమి లేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా స్కీంతో కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పించనుంది. ఈ స్కీంను జనవరి 26 నుంచి ప్రారంభించగా ఏడాదికి రెండు విడతల్లో రూ.12వేలు జమ చేయనున్నది. ఈ స్కీంకు సంబంధించి ప్రభుత్వం కసరత్తు చేస్తుండగా లబ్దిదారుల ఎంపిక కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. మండలంలో 30 గ్రామాలు ఉండగా సుమారు 1000 కుటుంబాలను ప్రభుత్వం అర్హులుగా గుర్తించినట్లు సమాచారం. వ్యవసాయ భూమి లేకుండా, ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్నవారు ఈస్కీంకు ఎలిజిబుల్‌గా ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ఉపాధి హామీలో సంవత్సరానికి కనీసం 20 రోజులు పని చేసి ఉండాలనే నిబంధన పెట్టింది. అందుకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నది. అర్హులను గుర్తించే బాధ్యతను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు అప్పగించింది.

- సుమారు10 లక్షల మంది లబ్ధిదారులు

ఉపాధి హామీ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 53.07 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. ఇందులో 1.10 కోట్ల మంది సభ్యులుగా ఉన్నారు. వీరిలో 29 లక్షల మంది జాబ్ కార్డుదారులకు ఎలాంటి భూమి లేదని గుర్తించారు. ఇందులో చాలా కుటుంబాలు ఏడాదిలో ఒక రోజు నుంచి పది రోజులు మాత్రమే పని చేసినట్లు గుర్తించారు. కనీసం 20 రోజులు పని చేసి ఉండాలనే నిబంధనను అమలు చేస్తామని, 20 రోజులు ప్రామాణికంతో రాష్ట్రంలో 10 లక్షల కుటుంబాలు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. వీరికి ప్రతి పంట సీజన్ కు రూ.6 వేలు చొప్పున ఇస్తే, రూ. 600 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిసింది.

- కూలీతో సమానంగా..

భూమి లేని నిరుపేదల కోసం 2005లో అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ స్కీంను తీసుకువచ్చింది. కోట్లాది మంది ఉపాధికి భరోసా కల్పించింది. ఇప్పుడు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలకు ఆత్మీయ భరోసా స్కీం ద్వారా ఏడాదికి రూ. 12 వేలు అందజేయనున్నది. ఈ పథకం వ్యవసాయ కూలీలు పొందే మొత్తం ఉపాధి హామీ పనులకు హాజరవుతున్న పని దినాలతో సమానంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఉపాధి హామీలో రోజుకు గరిష్టంగా రూ.230 వరకు చెల్లిస్తారు. అయితే కూలీలు సగటుగా రూ.200 పొందుతున్నారు. గరిష్ఠంగా 100 రోజులు పనిచేయడానికి అవకాశం ఉంటుంది. ఈలెక్కన వారికి రూ.20 వేలు వస్తాయి. ఇలా వంద రోజులు పనిచేసిన వారు గతేడాది 1.34 లక్షల జాబ్ కార్డుదారులు మాత్రమే ఉన్నారు. దీంతో వంద రోజులు పనికి వచ్చే వారు తక్కువనే చెప్పవచ్చు. ఈనేపథ్యంలో సగటున వచ్చే కూలీ మొత్తాన్ని లెక్కిస్తే ప్రభుత్వం ఇచ్చే రూ.12 వేలకు ఉంటుందని అధికారులు లెక్కలు వేశారు.

భూమిలేని నిరుపేదలు అర్హులు..



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద మండల వ్యాప్తంగా భూమిలేని నిరుపేదలను అన్ని గ్రామాల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి 1000 మందిని గుర్తించాం.. మండలంలోని ఖానాపురం గ్రామంలో 48 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇచ్చారు. ప్రజా పాలన గ్రామసభలో తప్పిపోయిన వారిని గుర్తించి వారి దగ్గర నుండి అప్లికేషన్లు తీసుకున్నాం. వారికి కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వచ్చే విధంగా చూస్తాం.

మధు, ఏపీవో తొర్రూర్

ప్రత్యేకాధికారి పాలనతోనైనా సమస్యలు గాడినపడేనా..?









- తొర్రూరు మున్సిపాలిటీలో..
  స్వాగతం పలుకుతున్న సమస్యలు
- నాలుగు మున్సిపాలిటీలకు ఒక్కరే బాస్

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీలో పాలకవర్గ పాలన ముగిసింది. ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. మహబూబాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలకు కలిపి స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్‌కు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. ఆయా మున్సిపాలిటీలలో బాధ్యతలు చేపట్టారు. పెండింగ్ లో ఉన్న పనులు, అడుగడుగునా సమస్యలు, తీర్చేందుకు నిధులు లేక కొట్టుమిట్టాడుతున్న మున్సిపాలిటీలను ఆయన ఒక్కరే ఎలా సమన్వయం చేస్తారు. సమస్యలను ఎలా పరిష్కరిస్తారనేది సవాల్ గా మారింది. మరోవైపు సవాలక్ష రాజకీయాలతో ఐదేండ్లు తమ సమస్యలను ఎవరూ పట్టించుకోలేదని, స్పెషల్ ఆఫీసర్ అయినా సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

2011 జనాభా లెక్కల ప్రకారం 20 వేల జనాభా ఉన్న తొర్రూరు మున్సిపాలిటీ 16 వార్డులుగా ఏర్పడింది. ఐదేళ్లు గడిచినప్పటికీ ప్రజలకు మౌళిక సదుపాయాలు అందక ఎక్కడి సమస్యలు అక్కడే అన్న చందంగా ఉన్నాయి. సుమారు రూ.10 కోట్ల నిధులతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. దీంతో నిత్యం ట్రాఫిక్ సమస్య వెంటాడుతుంది. రూ.నాలుగు కోట్ల వ్యయంతో నిర్మించిన సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పనులు అసంపూర్తిగా మిగిలాయి. నాన్ వెజ్ మార్కెట్ నేటికీ ఉపయోగం లోకి రాలేదు. మిషన్ భగీరథ కారణంగా పట్టణంలోని రోడ్లన్నీ ధ్వంసమయ్యాయి. నిత్యం ఏదో ఒక వార్డులో పైపులు పగలడం, లీకేజీ అవడం వంటి సమస్యలతో పట్టణ ప్రజలు విసిగిపోతున్నారు. వారానికోసారి అయినా తాగునీరు అందడం లేదు. రూ.మూడు కోట్ల 50 లక్షలతో యతి రాజారావు స్మారక చిల్డ్రన్స్ పార్క్ నిర్మించారు. సరైన మెయింటనెన్స్ లేక పార్కు వేలవేల పోతుంది. అందులో ఏర్పాటు చేసిన పరికరాలు తుప్పు పట్టి పోతున్నాయి. సెంట్రల్ లైటింగ్, డివైడర్ నిర్మాణం పనులు పూర్తికాలేదు. వివిధ వార్డుల్లో 23 కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు వేశారు. అవి అధ్వాన్నంగా తయారయ్యాయి. 11 కిలోమీటర్ల మేర సైడ్ కాలువలు నిర్మించారు. వాటిని శుభ్రం చేసే దిక్కు లేక కంపు కొడుతున్నాయి. రూ.రెండు కోట్లతో దోభి ఘాట్లు నిర్మించారు. అవి నిరుపయోగంగా ఉన్నాయి. వైకుంఠధామాలు, అంగడి నిర్వహణ గాలికి వదిలేశారు. తొర్రూరు పెద్ద చెరువును ట్యాంకు బండిగా మార్చడం, 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు, మున్సిపాలిటీకి నూతన భవన నిర్మాణం వంటి పనులు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి. ఫైర్ స్టేషన్, సబ్ ట్రెజరీ కార్యాలయం ఈప్రాంత ప్రజలకు అందరిని ద్రాక్షగా మారింది. ఫుట్‌ఫాత్ ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్య, ఖాళీ ప్లాట్లు చెత్తకుప్పలుగా మారి దోమలను పెంచుతున్నాయి. కోట్లు ఖర్చుపెట్టినా సుందరీ కరణ పనులన్ని కనీసం నిర్వహణ లేక కళావిహీనంగా మారాయి. డివైడర్ల మధ్య ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లే కోనో కార్పస్ మొక్కలు నాటి రూ.లక్షలు ఖర్చు చేశారు. అధికారుల అవగాహన లేమి, ప్రజాప్రతినిధుల పట్టింపు లేనితనం వలన రూ.లక్షలు ఖర్చు చేసి నాటిన కోనో కార్పస్ మొక్కలు నాలుగేండ్లు పెరిగి చెట్లు అయినాయి. నేడు రూ.25 లక్షల ప్రజాధనం వధా ఖర్చు చేసి వాటిని తొలగించారు. మున్సిపాలిటీ నుండి హరిపిరాల వెళ్లే రోడ్డు, కంఠాయపాలెం వెళ్లే రోడ్డు, చింతలపల్లి వెళ్లే రోడ్డు దారులు విస్తరణ చేయాలని మున్సిపాలిటీ పాలకవర్గం తీర్మానం చేసింది. ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. నాలుగేళ్లు గడిచినా పనులు మొదలు పెట్టలేదు. దీనితో ఈమార్గాల్లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది. పట్టణంలో చెత్త సేకరణ పనులు అంతంతే. ఏ వీధిలో చూసినా చెత్తకుప్పలే దర్శనం ఇస్తాయి. వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన వీధి దీపాలు సగం వెలగడం లేదు. రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాలుగేళ్ల పాటు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గం లోని తొర్రూరు మున్సిపాలిటీ పాలకవర్గం పెద్దగా ఆశించిన స్థాయిలో అభివద్ధి కార్యక్రమాలు చేయలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లు, మురికి కాల్వలు నిర్మించడం తప్ప ఎక్కడ స్పష్టమైన అభివద్ధి కనిపించడం లేదని విమర్శలు ఉన్నాయి. అయితే చివరి రోజుల్లో మాత్రం ప్రజాప్రతినిధులు హడావుడి చేసి అనేక పనులను పాలకవర్గం తీర్మానం చేసింది. అయితే ఇదంతా కమిషన్ల కోసమే ఇలా హడావుడి చేస్తున్నారంటూ పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇక ప్రత్యేక పాలనలోనైనా తమ సమస్యలు పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం ఫిబ్రవరి 03, 2025



అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మొగులపల్లి మండల ఎస్సైపై తప్పుడు ఆరోపణలతో ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన వ్యక్తులు సంపత్‌రావు, శశిధర్‌రావుపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు కొత్తూరు రవీందర్ కోరారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ధర్మ సమాజ్ పార్టీ కార్యాలయంలో రవీందర్ మాట్లాడారు. సంపత్‌రావు, పిన్నింటి రాజేశ్వరరావు ఇద్దరి మధ్య జరిగిన గొడవలో ఎస్సైని లాగి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం సరికాదని అన్నారు. ఇలాంటి చర్యలు అగ్రకుల దురంకారానికి నిదర్శనమని అన్నారు. ఎస్సై అశోక్ వృత్తిరీత్యా ప్రజలతో మమేకమవుతూ సేవలందిస్తు ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు పొందారని తెలిపారు. ఎస్ఐ పై ఆరోపణలు చేయడం తగదన్నారు. భూపాలపల్లి జిల్లా దళిత అధికారులకు రక్షణ కరువైందని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలు జరగకుండా సంపత్ రావు పై శశిధర్ రావు పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరారు. లేదంటే దళిత వారి పోరాటలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ జిల్లా కన్వీనర్ భోయిని జగన్ మహారాజ్, బండారి దశరథం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆశీర్వచనాలు

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గూడెల్లి రమ రాజయ్య గార్ల కూతురు అఖిల శ్రవణ్, పంగిడిపల్లి గ్రామానికి చెందిన బండారి మల్లయ్య సౌందర్య కూతురు వివాహవేడుకలు ఆదివారం జరిగాయి. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మండల ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, కాంగ్రెస్ నాయకులు కూర వెంకట్రాజిరెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు, జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, వంగ నరేష్ మాజీ సర్పంచ్ రాచమల్ల సంపత్, గ్రామ శాఖ అధ్యక్షుడు తోట ముండయ్య, నాయకులు పాల్గొన్నారు.

'సూర్య, రవిచందర్' ఆశీర్వచనాలు

నవతెలంగాణ -ములుగు

ములుగు పట్టణానికి చెందిన గజ్జి దేవక్క రాజయ్య యాదవ్ కుమారుడు రాజకుమార్‌యాదవ్ వివాహ మహోత్సవ కార్యక్రమం ములుగు లీలా గార్డెన్‌లో ఆదివారం జరిగింది. మల్లంపల్లి మండలం మంచినీళ్ల పల్లి గ్రామానికి చెందిన గొర్రె కొమురమ్మ రాజయ్య కూతురు మాధవి, శ్రీధర్ వివాహం జరిగింది. మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, జిల్లా నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జక్కుల రేవంత్ యాదవ్, జిల్లా యూత్ కార్యదర్శి నేపాల్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఓం ప్రకాష్, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి, మండల యూత్ ఉపాధ్యక్షుడు రాజు, జిల్లా యూత్ నాయకుడు నాంపల్లి సుమన్ పాల్గొన్నారు.

మిర్చిలో తామరపురుగు, ఎర్రనల్లి

ఆందోళనలో రైతాంగం
దిగుబడిపై వెంటాడుతున్న భయం
నష్టనివారణ చర్యల్లో నిమగ్నమైన రైతులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

వాణిజ్య పంటల్లో కీలకమైన మిర్చిని తామర పురుగు, ఎర్రనల్లి ఆశిస్తుండటంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. సాగు విస్తీర?ంలో వరి, పత్తి పైర్ల తర్వాత మిర్చి ఎక్కువగా ఉంటుంది. జూలై నెలాఖరు నుంచి ఆగస్టు మొదటి వారం వరకు రైతులు మిర్చి సాగు చేయగా గత ఐదు నెలలుగా ఎలాంటి చీడపీడలు లేకపోవడంతో దిగుబడి ఆశాజనకంగా రైతులు ఆశించారు. కానీ పూత,కాత తెగుళ్లు ఆశిస్తుండడంతో వారిని భయం వెంటాడుతోంది. మిర్చిలో అక్కడక్కడా తామర పురుగు, ఎర్రనల్లి ఆశించగా, రానురాను ఉధ తి ఎలా ఉంటుందోననే భయంతో సస్యరక్షణ చర్యలు చేపడుతున్నారు.

మండలంలోని తాడిచెర్ల, మల్లారం,కిషన్ రావుపల్లి, గాదంపల్లి, దుబ్బపేట,అడ్వాలపల్లి,నాచారం,అంసాన్‌పల్లి గ్రామాల్లో ఈ ఏడాది మూడువేల ఎకరాల్లో మిరప సాగుచేశారు. ఏపుగా పెరిగిన మిరప పైరు దిగుబడి కూడా అదే స్థాయిలో ఉంటుందని భావిస్తుండగా రైతులకు చేదు అనుభవం ఎదురవుతోంది. ఊహించని స్థితిలో మిర్చిలో ఎర్ర నల్లి. తామర పురుగు బయటపడుతోంది. ఒక్కో రైతు ఎక రాకు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టగా ఇప్పుడు తెగుళ్లు ఆశిస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్నది. అక్క డక్కడా పిందె కాస్త కాయ అవుతోంది. ఈ దశలో ఎర్ర నల్లి ఆశిస్తుండగా ఆకు రసాన్ని పీల్చివేస్తోంది. అలాగే, కొత్తరకం తామర పురుగు పూలలో దూరి కాయ రాని వ్వకుండా చేస్తోంది. అంతేకాక ఆకులు, కాయలను ఆశించి రసాన్ని పీలుస్తుండగా ఆపై ఉధ తి ఎలా ఉంటుందోనని భయపడుతున్నారు. ఇప్పటికే పలువురు రైతులు తెగుళ్ల నివారణకు మం దులు స్ప్రే చేయడం మొదలు పెట్టారు. తామర పురుగులు ఒక మి.మీ.కన్నా తక్కువ పొడవుతో ఉండి నలుపు రంగులో సన్నగా కనిపిస్తాయి. ఆడ పురుగులు నలుపు రంగు లో మగ పురుగుల కంటే పొడవుగా ఉంటాయి. మగ పురుగులు పసుపు రంగులో చిన్నవిగా ఉన్నాయని చెబుతున్నారు, పైర్లను ఆశిస్తున్న వాటిలో ఆడ పురు గులే ఎక్కువ సంఖ్యలో ఉంటున్నాయని తెలుస్తోంది. ఈ లక్షణాలతో పురుగులు కనిపిస్తే అధికారులను సంప్రదించి సస్యరక్ష ణ చర్యలు మొదలుపెడితేనే దిగుబడిపై ప్రభావం ఉండదని పలువురు చెబుతున్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ఎకరాకు 50కి పైగా నీలి రంగు,జిగురు అట్టలు అమర్చుకుంటే తామర పురుగులను ఆకర్షిస్తాయి. ఇది రైతులంతా సామూహికంగా చేయాలి. నీటిలో వేపనూనె కలిపి పిచికారీ చేస్తే పురుగుల వ ద్ధిని అడ్డుకోవచ్చు. సింథటిక్ పైరిథ్రాయిడ్స్, ఇతర రసాయనిక మందులు తరచూ పిచికారీ చేయొద్దు.

-ఉద్యానశాఖ అధికారి రమేష్

ఆర్థిక అసమానతలను తొలగించని బడ్జెట్ : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఆర్థిక అసమానతలకు తొలగించని 2025 ఆర్థి క బడ్జెట్ అని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరు శ్రీకాంత్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సి పల్ పరిధి కారల్‌మార్క్స్ కాలనీలోని సీపీఐ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ... ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవే శపెట్టిన 2025 కేంద్ర బడ్జెట్ ఆశాజనకంగా లేదన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఆర్థిక అ సమానతలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. ఉపాధిలో 25 ఏళ్లలోపు వ్యక్తుల నిష్పత్తి 2018-19లో 68.9శాతం నుండి 2023-24లో 50.2శాతంకి పడిపోయిందన్నారు. కార్మిక, యువత వ్యతిరేక బడ్జెట్‌ను డివైఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భుక్యా నవీన్, జిల్లా ఉపా ధ్యక్షురాలు బంధు సుజాత, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర స్వాతి, జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా నేడు ఆందోళన

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి అశోక్

నవతెలంగాణ- ములుగు

టీపీసీసీ ఆదేశాల మేరకు రాష్ట్ర పం చాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క పిలుపు మేరకు నేడు (సోమ వారం) ఉదయం 11 గంటలకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పై చూపిన వివక్షకు నిరసనగా జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదివారం పిలుపునిచ్చారు. కేంద్రం తెలంగాణకు అన్ని రంగాల్లోనూ తీరని అన్యాయం చేసిందనీ ,ఏ రంగా నికి కూడా ఆశించిన మేర నిధులు కేటాయించకుండా వివక్ష చూపించిందని అన్నారు. ములుగులోని గిరిజన యూనివర్సిటీకి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటా యించ లేదని, రెండు బీఏ కోర్సులతో తాత్కాలిక భవ నంలో నడుస్తున్న యూనివర్సిటీకి బడ్జెట్ లో నిధులు కేటాయించలేదన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం కింద ఆశించిన మేర తెలం గాణకు నిధులు కేటాయించలేదన్నారు. ఇలా అనేక రకాలుగా కేంద్ర ప్ర భుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఆందోళన కార్య క్రమం విజయవంతం చేయాలని ఆయన పిలుపుఇచ్చారు.





కేంద్ర బడ్జెట్‌లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం

తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం
జిల్లా ప్రధాన కార్యదర్శి పోలం రాజేందర్

నవతెలంగాణ-మహదేవపూర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆదివాసీలకు ఎలాంటి కేటాయింపులు పెంచకుండా అన్యాయం చేసిందని, గత బడ్జెట్‌లో కేటాయించిన దాని కంటే మరింత తక్కువ కేటాయింపులు చేసిందని తెలంగాణఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం .రాజేందర్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్‌లో దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సి ఉన్నదన్నారు. 7శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్‌కు రూ.3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ.1,29,249 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది రూ.13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది అదనంగా కేవలం రూ.1925 కలిపి రూ.14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ది చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు. ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమన్నారు. రాజ్యాంగబద్ధంగా గిరిజనుల అభివ ద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. గిరిజన సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించాయన్నారు.

అనుచిత వ్యాఖ్యలు తగవు

నవతెలంగాణ-టేకుమట్ల

భారతదేశ ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముపై అనుచిత వ్యాఖ్యలు తగవని బీజేపీ టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను కండిస్తున్నామని అన్నారు. భారతదేశ అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తిని అవమానపరిచినందుకు వారి భారత దేశ పౌరసత్వాన్ని రద్దు చేయాలని అన్నారు. ఈ విషయాన్ని అత్యంత న్యాయస్థానం సుమోటాగా స్వీకరించి విచారణ జరిపించాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వరం సబ్‌స్టేషన్ పరిధి కాళేశ్వరం, మెట్‌పల్లి గ్రామంలో నేడు 11 కేవీ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాలో అందరాయం కలుగుతుందని మహదేవపూర్ విద్యుత్ ఏఈ శ్రీకాంత్ ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 9గంటల నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.